www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 176 | సోమవారం, మార్చి 18 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# కవిత అరెస్ట్.. ఎవరికి ప్లస్?

- ఎన్నికల ముందు కీలక అడుగు వేసిన ఈడీ
- ఇన్నాళ్లు కాలయాపన చేసిన దర్యాప్తు సంస్థ
- అసెంబ్లీ ఎన్నికల ముందు అరెస్టు చేస్తే బీజేపీకి మైలేజీ వచ్చేదంటున్న విశ్లేషకులు
- సానుభూతి ఓట్ల కోసం బీఆర్ఎస్ యత్నం
- చర్చనీయాంశంగా మారిన ఎమ్మెల్సీ అరెస్టు



**హైదరాబాద్, క్విక్ టుడే :** మొత్తానికి ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ కీలక అడుగు వేసింది. ఈ స్కామ్ లో కీలక నిందితురాలని భావిస్తూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్టు చేసింది. రాత్రి 8 గంటల 45 నిమిషాలకు ఫ్లైట్ బుక్ చేసి..కవితను అందులో ఢిల్లీకి తరలించి, తమ కస్టడిలోకి తీసుకోనున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ఒక్కసారిగా సంచలనం నమోదయింది. పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక మాజీ ముఖ్యమంత్రి కూతురిని ఈడీ అరెస్టు చేయడం కలకలం రేపింది. వాస్తవానికి కవిత అరెస్టు ఎప్పుడో జరగాల్సి ఉండగా.. ఇన్నాళ్లపాటు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ కాలయాపన చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఒకానొక దశలో బిజెపికి కెసిఆర్ మోకరిల్లారని.. అందువల్లే కవితను అరెస్టు చేయకుండా ఈడి నిశ్శబ్దంగా ఉంటుందని కాంగ్రెస్ అప్పట్లో ఆరోపించింది.. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆమె అరెస్టు ఉంటుందని వార్తలు వినిపించాయి. అయితే అప్పుడు కూడా ఈడి సైలెంట్ గానే ఉంది. కానీ అనూహ్యంగా పార్లమెంట్ ఎన్నికల ముందు కవితను అరెస్టు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కవితను అరెస్టు చేస్తే రాజకీయంగా బిజెపికి లాభం ఉంటుందా? నష్టం ఉంటుందా? అనే చర్చలు తెరపై వస్తున్నాయి.. వాస్తవానికి కవితను ముందే అరెస్టు చేసి ఉంటే అసెంబ్లీ ఎన్నికల ముందు భారతీయ జనతా పార్టీకి ఎంతో కొంత మైలేజ్ వచ్చి ఉండేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అరెస్టు ద్వారా భారత రాష్ట్ర సమితికి మధ్య ఎటువంటి లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పినట్టయ్యేదని వివరిస్తున్నారు. కానీ అలాంటి చర్యలకు పాల్పడకపోవడంతో భారతీయ జనతా

మిగతా 3లో...

## కంచెలు బద్దలు కొట్టి స్వేచ్ఛను కల్పించాం

### - సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ క్విక్ టుడే :** సామంతులలాగా అధికారం కొద్ది మంది అధికారుల చేతిలో పెట్టకుండా అధికారులందరికీ పాలనలో స్వేచ్ఛను కల్పించి పారదర్శకతను తీసుకువచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ధర్నాచౌక్ వద్దు అన్న వారిని కూడా ధర్నా చేసుకోనిచ్చిన ప్రభుత్వం మాదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో రేవంత్ మాట్లాడారు.

నిజాంను తరిమికొట్టిన చరిత్ర ఉన్న తెలంగాణ మళ్లీ అలాంటి రాజరిక పోకడలు అవలంబించిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పారన్నారు. ప్రగతిభవన్ కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు ప్రవేశం కల్పించామని, ముఖ్యమంత్రి సహా మంత్రులందరూ ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. ఉద్యమంలో మాట్లాడిన మాటలను మర్చిపోయి కేసీఆర్ తెలంగాణ సంస్కృతిని చెరిపే ప్రయత్నం చేశారన్నారు. మేం వచ్చిన తర్వాత జయజయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చి తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేశామన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత బస్సు తీసుకువచ్చి, ఆరోగ్య శ్రీ పరిమితి పెంచాం. గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్,. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చామన్నారు. తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరి కమిషన్(ఈఆర్సీ)లో కేసీఆర్ నాటిన గంజాయి మొక్క ఒకటి గృహజ్యోతి డబ్బులు ముందే డిస్కంలకు ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసు ఇచ్చిందని, ఇచ్చిన వ్యక్తి ఇంటి పేరు కూడా తన్నీరని ఎద్దేవా చేశారు. ఈ తన్నీరుకు గతంలో రైతులకు ఉచిత విద్యుత్ డబ్బులు కేసీఆర్ ముందే ఇచ్చాడో లేదా తెల్వదా.

ఈ గంజాయి మొక్కలన్నింటిని సమూలంగా పీకేస్తాం' అని రేవంత్ హెచ్చరించారు.

**స్వేచ్ఛకు మించింది ఏదీ లేదు**

గత ఏడాది డిసెంబర్ 3న తెలంగాణలో ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని, స్వేచ్ఛకు మించింది ఏదీ లేదని నిరూపించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువకుల ఆత్మబలిదానాలతో సమైక్య పాలన నుంచి విముక్తి పొంది ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో కేసీఆర్ రాజరికపోకడలను మళ్లీ తీసుకువచ్చారు. తన వారసులే ఆధిపత్యం చెలాయించాలని కోరుకున్నారు. కేసీఆర్ నిజాం నకలునే మళ్లీ చూపించాడు. ప్రశ్నిస్తే అణచివేయాలనుకున్నాడు. తిరుగుబాలు చేసి నవారందరినీ అణచివేశాడు. దీంతో ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పరిపాలనను తీసుకువచ్చారని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

**కవిత అరెస్టుపై సైటర్లు**

కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమ్మగారు లేకపోతే.. బతుకమ్మ ఆగదంటూ సెటైర్లు పేల్చారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్..

### పెద్ద ప్రమాదమే తప్పిందిగా..!?



**హైదరాబాద్ క్విక్ టుడే :** సీఎం రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్న ప్రభాకర్, దీప్ దాస్ మున్షీ ఉన్న ఇండిగో విమానం.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మళ్లీ శంషాబాద్ విమానాశ్రయంలోనే ల్యాండింగ్ అయింది. అయితే.. ఇందుకు కారణం విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్యే. దీంతో.. రేవంత్ రెడ్డి ముంబయి ప్రయాణం గంటన్నర ఆలస్యమైంది.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు సభ ముంబయిలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఈ సభకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి.. విమానంలో బయలుదేరగా.. టేకాఫ్ అయిన కాసేపట్లోనే ఎమెర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే.. సాంకేతిక లోపం తలెత్తటంతో.. మళ్లీ వెంటనే శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ సాంకేతిక సమస్య కారణంగా వీరి ముంబయి ప్రయాణం దాదాపు గంటన్నర పాటు ఆలస్యమైనట్లు తెలుస్తోంది.మధ్యాహ్నం సుమారు రెండున్నర సమయంలో ఇండిగో విమానంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీప్ దాస్ మున్షీ.. అందరూ కలిసి వెళ్లాల్సి ఉంది. అయితే.. సీఎం రేవంత్ రెడ్డి సహా మిగతా నేతలంతా ముంబయికి వెళ్లాల్సిన ఇండిగో విమానంలో కూర్చోగా.. టేకాఫ్ అయింది.

టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం కారణంగా ఇంజన్ వేడెక్కడం గమనించిన పైలట్.. వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి విమానాన్ని ఎమెర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. దీంతో.. పెద్ద ప్రమాదమే తప్పినట్టయింది.

## సరికొత్త ప్రచారాస్త్రాన్ని చేపట్టిన తెలంగాణ

**హైదరాబాద్ క్విక్ టుడే :** సార్వత్రిక ఎన్నికల ముందు తెలంగాణలో భారతీయ జనతా పార్టీ సరికొత్త ప్రచారాస్త్రాన్ని సిద్దం చేసింది. బీజేపీ సీనియర్ నేత లక్ష్మణ్‌తో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ప్రశ్నిస్తున్న తెలం గాణ పేరుతో వెబ్‌సైట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు తెలంగాణ పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఇచ్చిన గ్యారంటీల అమలు జరిగే వరకు కాంగ్రెస్?ను వెంటాడుతామని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలకు అమలు చేసే పత్తా లేకుండా పోయిందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో నేటి నుంచే ప్రశ్నించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ కుటుంబ పాలనలో తెలంగాణ తల్లి బంధీ అయిందని, ఉద్యమాలతో మొదలైన బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని మంట గలిపిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచిందని ధ్వజమెత్తారు. అందుకే భారతీయ జనతా పార్టీ నేటి నుంచే ప్రశ్నించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు కిషన్ రెడ్డి.

# బీజేపీలో చేరకపోతే అంతే...:

## మోడీపై రాహుల్ సంచలన ఆరోపణలు



**ముంబై క్విక్ టుడే :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బీజేపీ, ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర స్థాయి లో విమర్శలు, ఆరోపణలు చేశారు. ఆదివారం ముంబైలో జరిగిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ముగింపు సభలో ఆయన ప్రసం గించారు. ఈవీఎమ్‌లు, ఈడీ, సీబీఐ లేకుండా ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల్లో గెలవలేరని రాహుల్ ఆరోపించారు. మోడీ శక్తి కోసం ఒక ముసుగు అని అన్నారు. మహా రాష్ట్రకు చెందిన ఓ నాయకుడు తన తల్లి సోనియా గాంధీ వద్దకు వచ్చి ఏడ్చాడని.. ఈ శక్తితో తాను పోరాడ లేనని, అలా చేసి జైలుకు వెల్లడం ఇష్టం లేదని బాధపడ్డాడని రాహుల్ చెప్పుకొచ్చారు. మోడీ 56 అంగుళాల ఛాతీ లేని నిస్సార మనిషి అని విమర్శించారు. నరేంద్ర మోడీకి అవినీతిపై గుత్తాధిపత్యం ఉందంటూ ఆరోపణలు గుప్పిం చారు. సమాజంలో పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ద్వేషాన్ని ఎత్తిచూపడానికి తాను భారత్‌జోడో యాత్రలను ప్రారంభించాల్సి వచ్చిందని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ దేశ రాజు(ప్రధాని మోడీ) ఆత్మ ఈవీఎంలో ఉందని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. మరోసారు ఈవీఎంలను ఉపయోగించుకుని అధికారంలోకి రావాలని వారు అనుకుం టున్నారని ఆరోపిం చారు. అయితే ఈవీఎంకు ఉండే వీవీప్యాట్ రశీదు చాలా ముఖ్యమని అన్నారు. వీవీప్యాట్‌ని కూడా లెక్కించమని తాము భారత ఎన్నికల సంఘాన్ని కోరామని, కానీ తమ డిమాండ్ అంగీకరించలేదని తెలిపా రుదేశం కొద్దిమంది చేతుల్లోకి వెళ్లిం దన్న రాహుల్ గాంధీ.. దేశం కేవలం 23 మంది పారిశ్రామికవేత్తలు, 90 మంది అధి కారుల చేతుల్లో నడుస్తోందని విమర్శించారు.

## రేవంత్ రెడ్డి ఖబడ్దార్.. నోరు, ఒళ్లు దగ్గరపెట్టుకో..

### సీఎంకు ఈటల వార్నింగ్



**హైదరాబాద్ క్విక్ టుడే :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సంచలన కామెంట్లు చేశారు. నోరు, ఒళ్లు దగ్గరపెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడాలని.. ఏది పడితే అని మాట్లాడతామ ంటే జనాలు చూస్తూ ఊరుకోరంటూ హెచ్చరించారు. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోంది.. అప్రజాస్వామికంగా మాట్లాడితే.. ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్‌కు పట్టిన గతే నీకూ పడుతుందంటూ రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డే అందరికీ వార్నింగులు ఇస్తూ.. ఛాలెంజ్‌లు విసరటం చూస్తుంటాం.. కానీ రేవంత్ రెడ్డికే, అది కూడా సీఎం పదవిలో ఉండగా మాస్ వార్నింగ్ ఇచ్చారు ఈటల రాజేందర్.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు - అధికారుల కీలక సూచనలు..!!

**హైదరాబాద్ క్విక్ టుడే :** తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు ఏపీ వ్యాప్తంగా పరీక్షలు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు 7, 25,620 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6,23,092 మంది ఉండగా.. గత ఏడాది ఫెయిలై అయిన విద్యార్థులు 1,02,528 మంది ఉన్నారు. లీకేజీలను అరికట్టేందుకు ప్రశ్నాపత్రానికి ప్రత్యేక యూనిక్ కోడ్ నంబర్ ప్రింట్ చేశారు. సర్వం సిద్ధం రేపు (మార్చి 18) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్య పదో తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3,473 ఎగ్జాం సెంటర్లను విద్యాశాఖ సిద్ధం చేసింది. ప్రధాన పరీక్షలు 28వ తేదీతో ముగియనుండగా.. మిగతా రెండు రోజులు ఓరియంటల్, ఒకేషనల్ పరీక్షలు జరుగుతాయి. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకురాకుండా నిషేధించారు. 130 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

## గాంధీనగర్ లో ఉచిత కోలాటం

# శిక్షణ ముగింపు





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 17. (క్విక్ టుడే) :** ఉచిత కోలాట శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నల్లగొండ పట్టణం 39 వ గాంధీనగర్ లో మహిళలకు నెల రోజులపాటు వేస్తవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తోగోటి రమేష్ చారి తెలిపారు. దీనిలో భాగంగా శనివారం సాయంత్రం శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఒక పండుగ వాతావరణంలో విద్యుత్ దీపాలతో మామిడి తోరణాలతో వేదికను అలంకరణ చేసుకొని ఒకే రకమైన డ్రెస్ కోడ్ తోటి ఆధ్యాత్మిక పాటలతోటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని, ఈ శిక్షణలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చినటువంటి ఆధ్యాత్మిక ప్రవచకులు ఆర్కే వేదాంతం మాట్లాడుతూ ఒకప్పుడు గోకులంలో కృష్ణునితో గోపికలు కోలాటం నృత్యం చేసే వారిని, అటువంటి కోలాట నృత్యం మీరు నేర్చుకోవడం ఎంతో అదృష్టమని, కోలాటం ద్వారా మహిళలకు శారీరకంగా ఆరోగ్యంగా మరియు ఆధ్యాత్మిక పాట తోటి మానసికంగా ప్రశాంతంగా ఉంటుందని యొక్క ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినటువంటి మాస్టర్ రమేష్ కి, శిక్షణ పొందినటువంటి మహిళలకు అభినందనలు తెలియజేశారు, ముఖ్యఅతిథిగా నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శాసనంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కోలాటం మా హుజూర్నగర్ లోనే ఆడుతుంటారు అనుకునే వాడినని, ఇక్కడికి వచ్చిన తర్వాత మహిళల కోలాటం ప్రదర్శన చూసిన తర్వాత నల్గొండలో కూడా ఇంతటి అద్భుతమైనటువంటి కోలాటాన్ని మహిళలు నేర్చుకుంటున్నారని వాళ్ళందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మరియు పార్లమెంట్ ఇంచార్జ్ బండారు ప్రసాద్, కౌన్సిలర్ దాసరి సాయి, కౌన్సిలర్ బొజ్జ నాగరాజు, కార్యక్రమాని వీక్షించడానికి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వస్తా కొండూరు రాత్రి బస్సు పునః ప్రారంభం



**గుండాల, క్విక్ టుడే,** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యను వస్తాకొండూర్ గ్రామ ప్రజలు అడిగిన వెంటనే ఆర్టీసీ బస్సు నైట్ హాల్ట్ సౌకర్యాన్ని పునః ప్రారంభించారు. ఈసందర్భంగా పి.ఏ.సి.ఎస్ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, మాజీ ఎంపీపీ రావుల హరిత దేవి ఆధ్వర్యంలో గ్రామంలో పండగను తలపించేలా.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, యాదాద్రి డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, చైర్మన్ లింగాల బిక్షం గౌడ్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పెద్ద పరిశాల వస్తా కొండూరు గ్రామాలకు నైట్ హాల్ట్ బస్సు సౌకర్యము ఉండే గత ప్రభుత్వం ఆ బస్సును బందు చేసి రెండు సంవత్సరాలు గడిచిన పిదప ఈరోజు నుండి ఈ బస్సు పున ప్రారంభం అయ్యింది ఉదయం 5:30 గంటలకు వస్తాకొండూర్ గ్రామం నుండి బయలుదేరి పెద్దపడిశాల, తుర్కల షాపూర్, గుండాల మీదుగా వయా ఆలేరు నుంచి బస్సు హైదరాబాద్ వెళ్తుందని ప్రయాణికులు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాలబిందెల లక్ష్మయ్య, నాయకులు తీగల కొమరయ్య, పసునూరి నర్సిరెడ్డి, నసుబోతు స్వామి, లవకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు, బీటీపీఎస్ మధ్య లైటింగ్ ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే పాయకు వినతి పత్రం అందించిన సిపిఐ ఏం ఎల్ మాస్ లైన్ సభ్యులు....



**మణుగూరు మార్చి 17, క్విక్ టుడే :** మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు అలాగే, ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై లైటింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల నుంచి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కి ఆదివారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) నాయకులు వి. జానయ్య, పి. సంజీవరెడ్డి మాట్లాడుతూ మణుగూరు నుండి బీటీపీఎస్ కు బొగ్గు రవాణా కోసం రోజు వందలాది బొగ్గు టిప్పర్లు రాత్రి, పగలు తిరుగుతుంటాయని, ఇవి కాకుండా ఇసుక లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాలు తదితర వాహనాలు ఈ రహదారి గుండా అనేకం తిరుగుతుంటాయని అన్నారు. ఈ రహదారిలో ప్రధానంగా రాత్రి సమయాలలో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలకు డ్రైవర్ల అతివేగం, నిర్లక్ష్యం ఒక కారణం అయితే ఈ రహదారి మొత్తం చీకటిగా ఉండటం వలన సరిగా కనపడక పోవడం వలన కార్లు, ద్విచక్ర వాహనాలు బొగ్గు టిప్పర్లు ఢీకొని అనేక ప్రమాదాలు సంభవించి అంగవైకల్యం కావడం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి సంభవిస్తున్నాయి. గేదెలు తదితర మూగజీవాలు కూడా ప్రమాదాల బారిన పడుతున్నాయి అని అన్నారు. మణుగూరు నుండి జానంపేట వరకు సెంట్రల్ లైటింగ్ కోసం బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధుల నుండి లక్షలాది రూపాయలు వెచ్చించి స్తంభాలు వేసి, వైర్లు లాగినప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాకపోవడం వలన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి లైటింగ్ ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే గారు కూడా దీనిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాజకుమార్ తదితరులు ఉన్నారు.

## 10వ,తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

### పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సరైన ప్రణాళికలు రూపొందించుకొని, విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షల సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి ముందే పరీక్షా హాళ్లకు చేరుకునే విధంగా పక్క ప్రణాళిక చేసుకోవాలని తుంగతుర్తి రవి విద్యార్థులకు సూచించారు.

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE
INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775



## సిగురు రేణుక రవికుమార్ ఆధ్వర్యంలో”

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ” ప్రారంభం





బోడుప్పల్, క్విక్ టుడే : “మానవసేవే.. మాధవ సేవ”గా భావించి మనకు తోచినంతలో నలుగురికి సహాయం పడడంలోనే అసలైన సంతృప్తి లభిస్తుందని బోడుప్పల్ 15వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిగురు రేణుక రవికుమార్ అన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు తమ వంతు సామాజిక బాధ్యతగా 15వ డివిజన్ పరిధిలోని పేద, మధ్యతరగతి మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా శిక్షణ అందించే ఉచిత శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ పాల్గొని శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త లక్ష్మీ రవి గౌడ్ మాట్లాడుతూ మంచి నైపుణ్యం కలిగి సరైన అవకాశం లేక ఎంతో మంది మహిళలు వెనుకబడి పోతున్నారని అన్నారు. అలాంటి మహిళల కోసం ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం మంచి అవకాశం అని మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రేణుక రవీ కుమారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## ఏఐ విస్తరణతో మానవ పురోగతి : అడోబ్ ఇండియా డైరెక్టర్ వేణుగోపాలన్



**న్యూఢిల్లీ :**ఏఐతో కొలువుల కోత తప్పదనే ఆందోళనల నడుమ అడోబ్ ఇండియా డైరెక్టర్ వేణు గోపాలన్ లేటెస్ట్ టెక్నాలజీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో ఏఐ విస్తరించి, మానవుల పురోగతికి దారితీ స్తుందని పేర్కొ న్నారు. ఏఐతో ఎక్కువ మంది జాబ్ మార్కెట్‌లోకి రాగలుగుతారు.. ఇది సృజనాత్మకత ప్రజాస్వామీకరణకు దారితీస్తుందని అన్నారు.అదే సమయంలో ఏఐతో పని నాణ్యతను పెంపొందించడానికి నిపుణులకు వెసులుబాటు ఉంటుందని వేణుగోపాలన్ చెప్పారు. ఏఐని అర్థం చేసుకోవడం, దాన్ని స్వీకరించడం కీలకమని చెప్పారు. తద్వారా ఇది భవిష్యత్తులో వేగంగా ముందుకు సాగడానికి మిమ్మల్ని అనుమతిస్తుందని వేణుగోపాలన్ పేర్కొన్నారు.ఇక ఏఐ రాకతో ఉద్యోగులపై వేటు తప్పదని మరికొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏఐతో కోడర్స్ ఉద్యోగాలు కనుమరుగవుతాయని ఎన్‌విడియా సీఈవో హ్యావాంగ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు టెకీల్లో గుబులు రేపాయి. ఇక ఏఐతో భారత్‌లో ఐటీ కంపెనీల రిక్రూట్‌మెంట్ 70 శాతం తగ్గుతుందని హెచ్‌సీఎల్ మాజీ సీఈవో పేర్కొన్నారు.

## రతన్ టాటాకు పీవీ మెమోరియల్ అవార్డు




**న్యూఢిలీ :** టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటాకు మరో ప్రతిష్ఠాత్మక అవార్డు వరించింది. దాతృత్వ రంగంలో ఆయన చేసిన సేవలకుగాను పీవీ నర్సిహారావు మెమోరియల్ అవార్డుతో సత్కరించింది. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ అవార్డును రతన్ టాటాకు అందించారు. వ్యాపార ప్రపంచంలో రతన్ టాటా చాలా కీలకమైన వ్యక్తి, దాతృత్వంలో ఆయన చేసిన కృషికి, అవిశ్రాంత ప్రయత్నాలకు గుర్తింపు లభించినట్లు అయింది.ఏటా సం క్షేమం, మానవతా కారణాల కోసం అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారక పురస్కారాన్ని అందిస్తున్నారు. ఈ సారి మాత్రం టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటాను వరించింది. ఆయనకు వచ్చిన ఆదా యంలో సగం దాతృత్వాలకు కేటాయిస్తున్నారు. ఇందుకోసం ఏకంగా టాటా ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు కూడా. ఇలా కేటాయించిన నిధులను వైద్య, విద్య, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ సమతుల్యత కోసం వినియోగిస్తున్నారు. 86 ఏండ్ల వయస్సు కలిగిన రతన్ టాటాకు 2008 ఏడాదికిగాను పద్మ విభూషణ్, 2000కిగాను పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించారు.

## బీపీఎల్‌ఆర్‌ని పెంచిన ఎస్బీఐ



**న్యూఢిల్లీ :** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ).. బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు(బీపీఎల్ఆర్)ని సవరి ంచింది. ఈ నెల 15 నుంచి అమలులోకి వచే ్చలా బీపీఎల్‌ఆర్‌ని 15 శాతానికి పెంచింది. కానీ, మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు (ఎం సీఎల్ఆర్)ని యథాతథంగా ఉంచింది. బేస్ రే టుని 10.25 శాతంగా కొనసాగించింది.ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎం సీఎల్ఆర్ రేటు 8 శాతంగా ఉంచిన బ్యాంక్ నెల ఎంసీఎల్‌ఆర్‌ని 8.20 శాతంగాను, మూడు నెలల రేటును 8.2 శాతం, ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్‌ని 8.55 శాతంగా ఉంచింది. రుణ గ్రహీతలు అత్యధికంగా తీసుకునే ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై రేటును 8.65 శాతంగా నిర్ణయించింది. అలాగే రెండేండ్ల రుణాలపై ఎంసీఎల్ఆర్ రేటును 8.75 శాతం గాను, మూడేండ్ల కాలపరిమితిపై 8.85 శాతానికి సవరించింది. ఈబీఎల్ఆర్ మారలేదు

## కన్యాకుమారి టు కశ్మీర్ ఈటో ర్యాలీ

**హైదరాబాద్ :** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ ఈటో..భారత్‌లో తొలిసారిగా మహిళా డ్రైవర్లచేత మూడు చక్రాల వాహన ర్యాలీ హైదరాబాద్‌కు చేరుకున్నది. కన్యాకుమారి టు కశ్మీర్ చేపట్టిన ఈ ర్యాలీ ఎనిమిది రోజుల్లో వెయ్యి కిలోమీటర్లు పూర్తైనట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(సిడ్బీ), ఎలక్ట్రిక్ మొబిలిటీ యాస్ ఏ సర్వీస్‌తో కలిసి ఈటో మోటర్స్
ఈ ర్యాలీని నిర్వహిస్తున్నది. దీంట్లో భాగంగా క్లీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా 800 ఈవీ చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పింది. ఎనిమిది మంది సభ్యులు కలిగిన ఈ టీం 30 రోజుల్లో 3,333 కిలోమీటర్లు ప్రయాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

(మొదటి పేజీ తరువాయి)

## కవిత అరెస్ట్..

పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో చావు దెబ్బ తినాల్సి వచ్చిందని వారు గుర్తు చేస్తున్నారు.. పైగా అప్పట్లో కాంగ్రెస్ పార్టీ బిజెపికి, భారత రాష్ట్ర సమితికి మధ్య ఒక అంగీకారం ఉందని, అందువల్లే కవితను అరెస్టు చేయడం లేదని ఆరోపించింది. ఇది అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపించింది. ఆరు గ్యారెంటీలకు తోడు ప్రజలు ఆ మాటలను నమ్మడంతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఆరోపించినట్టుగానే బిజెపి, భారత రాష్ట్ర సమితి అడుగులు ఉండటంతో ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి కమలనాథులకు ఏర్పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో చావు దెబ్బ తినడం, భారత రాష్ట్ర సమితి కూడా ఓడిపోవడం.. వాటి పరిణామాలతో ఒక్కసారిగా బీజేపీ పెద్దల్లో అంతర్మథనం ఏర్పడింది. ఎలాగైనా తెలంగాణలో చక్రం తిప్పాలని, దానికి బలమైన పునాదులు వేసుకోవాలని భావించారు. వారి ఆలోచనలకు తగ్గట్టుగానే ఈ డీ కవితను అరెస్టు చేసింది.కవిత అరెస్టయిన నేపథ్యంలో.. బిజెపి తదుపరి అడుగులు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది. కవిత అరెస్టు ద్వారా భారత రాష్ట్ర సమితి స్థానాన్ని ఆక్రమించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు భావిస్తున్నారు. 17 పార్లమెంటు స్థానాలు ఉన్న తెలంగాణలో పది నుంచి 12 స్థానాలు గెలుచు కోవాలని.. ఎందుకంటే గత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి 9 స్థానాల్లో విజయం సాధించింది. అయితే దాని స్థానంలో పాగా వేయడం ద్వారా బలాన్ని పెంచుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది.. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో నలుగురు ఎంపీలు ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో.. ఆ ఊపును పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిబింబించకుండా చేయాలనేది బిజెపి పెద్దల ప్లాన్. ఇందులో భాగంగానే ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటించారు. అవినీతి చేసిన వారికి ప్రజా జీవితంలో తావు లేదని సంకేతాలు ఇచ్చారు. ప్రధాని వచ్చిన కొద్ది రోజులకే కవిత అరెస్టు చోటు చేసుకోవడం విశేషం. అయితే కవిత అరెస్టు రాజకీయంగా భారతీయ జనతా పార్టీకి ఎంతవరకు లాభిస్తుందో.. అంతవరకు నష్టం చేకూర్చుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కవిత అరెస్టును సింపతిగా భారత రాష్ట్ర సమితి వాడుకుంటుందని.. అప్పుడు అది ఆ పార్టీకి లాభం చేకూర్చుతుందని వారు అంటున్నారు. మరి దీనిని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎలా అడ్డుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# రేషన్ కార్డుల పంపిణీకి... అంతా సిద్ధం

**నిజామాబాద్, క్విక్ టుడే :** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో వంద రోజులు పూర్తిచేసుకుంది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ మాత్రమే అందిస్తోంది. ఈ పథకాలన్నీ రేషన్ కార్డు ఉన్నవారికే అందిస్తోంది. దీంతో అర్హత ఉండి రేషన్ కార్డు లేనివారు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రేవంత్ సర్కార్ పేదలకు కొత్త రేషన్‌కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది.రాష్ట్రంలో ప్రస్తుతం 92 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. అయినా లక్షల మంది కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డు తప్పనిసరి కావడంతో చాలా మంది కార్డు కావాలని కోరుకుంటున్నారు. గడిచిన పదేళ్లలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. దీంతో కొత్త ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. నాలుగు రోజుల క్రితం జరిగిన కేబినెట్ భేటీలో కొత్త రేషన్ కార్డుల జారీపై నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఎంత మందికి కార్డులు ఇస్తారు. అర్హతలు ఏంటి, ప్రమాణాలు ఎలా నిర్ణయిస్తారు అన్న



చర్చ జరుగుతోంది.ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికి తెల్ల రేషన్‌కార్డు అందించాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు, ఆరు గ్యారంటీలకు రేషన్‌కార్డు తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలో మరింత మంది పేదలకు రేషన్‌కార్డు ఇచ్చి పథకాలు అందించాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించింది. ఇటీవల ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా 20 లక్షల మంది కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను స్క్రూటినీ చేసి తర్వాత ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తారని తెలుస్తోంది. అర్హులని నిర్ధారణ చేసిన తర్వాత కార్డులు జారీ చేస్తారని తెలుస్తోంది. ఇక ప్రభుత్వ ఉద్యోగులు, సొంత ఇల్లు, కారు ఉన్నవారు, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించేవారికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అలాంటి అనర్హులు ఉంటే వారి కార్డులను తొలగించే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దరఖాస్తుదారు ఆర్థిక స్థితిగతులు, జీవన విధానం పరిశీలించిన తర్వాతే అర్హతను నిర్ణయిస్తారని సమాచారం. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు న్యాయం జరిగేలా రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఈమేరకు అధికారులు ప్రక్రియ వేగవంతం చేశారు. త్వరలోనే కార్డులు జారీ చేసే అవకాశం ఉంది.

# ఎమ్మెల్సీ స్థానంలో గెలిచేదెలా..?

**మహబూబ్ నగర్, క్విక్ టుడే :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఎక్కువగా ఉంది. అయితే బీఆర్ఎస్ కు పులి మీద పుట్రలా ఎమ్మెల్సీ ఎన్నిక కూడా కొత్త టెన్షన్ పుట్టిస్తోంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారుతోంది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆరెస్ మధ్య పోరు కేంద్రీకృ తమై ఉన్నది. అసెంబ్లీ ఎన్నికల్లో పరువు పోగొట్టుకున్న గులాబీ పార్టీ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి, పోయిన పరువు నిలబెట్టుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటి అదే ఊపులో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున ఫార్మా కంపెనీ అధినేతల్లో ఒకరైన మన్నే జీవన్ రెడ్డి, బీఆరెస్ నుంచి పాలమూరు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇరు పార్టీల అభ్యర్థులు ఒకే సామాజిక వర్గం కావడం, ఇద్దరు నేతలకు ఆర్థిక బలం ఉండటంతో నువ్వా నేనా అనే స్థాయిలో ప్రచారంలో దూసుకెళుతున్నారు. గతంలో ఈ ఎమ్మెల్సీ స్థానంలో కసిరెడ్డి నారాయణ రెడ్డి బీఆరెస్ తరఫున గెలుపొందారు. ప్రస్తుతం ఆయన కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం అదే స్థానానికి ఎన్నిక జరుగుతోంది. అప్పుడు ఎమ్మెల్సీగా కసిరెడ్డి నారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదు. ఇటీవల జరిగి న అసెంబ్లీ ఎన్నికల తరువాత బీఆరెస్ పరిస్థితి అధ్వానంగా మారిందనే అభిప్రాయాలు ఉన్నాయి. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆరెస్‌కు ఓటేసిన సభ్యులు ప్రస్తుతం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. క్రాస్ ఓటింగ్ జరిగితే కాంగ్రెస్ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం పొందే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. మన్నె జీవన్ రెడ్డి .. సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డికి అత్యంత సమీప బంధువు. ఒకవేళ క్రాస్ ఓటింగ్ జరగకుండా బీఆరెస్ అధిష్ఠానం కట్టడి చేస్తే ఆ పార్టీ అభ్యర్థి గెలిచే ఆస్కారం ఉంటుందని అంటున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితి బట్టి చూస్తే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉండటంతో బీఆరెస్ అధిష్ఠానం మాటవినే పరిస్థితిలో సభ్యులు ఉంటారా? అనే సందేహాన్ని గులాబీ శ్రేణులే వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిలో కాంగ్రెస్‌కు సంఖ్యాబలం తక్కువగా ఉంది. ఎన్నికల సమయం వరకు వీలైంత మంది సభ్యులను కాంగ్రెస్ వైపు తిప్పుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధి ంచాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ ఎన్నికల్లో విజయాన్ని సవాలుగా స్వీకరించారు. ఇప్పటికీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభమైంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి సంబంధించి 1439 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 832 మంది సభ్యులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జడ్పీ చైర్మన్‌లు ఉండగా.. 449 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, 14 మంది ఎమ్మెల్యేలు, ఇతర సభ్యులు ఉన్నారు. వీరంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలను పరిశీలిస్తే 900 మంది బీఆరెస్‌కు చెందిన సభ్యులు ఉండగా కాంగ్రెస్‌కు అప్పట్లో 218 మంది మాత్రమే ఉన్నారు. బీజేపీకి 35 మం ది ఉండగా ఇతర పార్టీ లకు చెందిన వారు ఉన్నారు. ఆ రీత్యా ఈసారి బీఆరెస్ అభ్యర్థికే విజ యావకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం బీఆరెస్‌కు రాజకీయంగా ఎదురు గాలి వీచడంతో పాటు.. కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయి. సంఖ్యా బలం గులాబీ పార్టీకి ఉన్నా సభ్యులను నడిపించే నాయకులు లేకుండా పోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 14 స్థానాల్లో రెండు స్థానాలకే ఆ పార్టీ పరిమితం అయ్యింది. దీంతో జిల్లాలో ఎమ్మెల్యేల సంఖ్య కాంగ్రెస్‌కు కావడంతో స్థానిక సంస్థల సభ్యులు అధిక శాతం ఎమ్మెల్యేల మాట వింటారని భావిస్తున్నారు. నియోజ కవర్గంలో ఎమ్మెల్యేల మాటపైనే సభ్యులు ఉండే అవకాశం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే చాలా మంది స్థానిక సంస్థల సభ్యులు కాంగ్రెస్ వైపు తరలి వస్తున్నారు. ఇదివరకే మహబూబ్ నగర్‌లో మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే మద్దతుగా నిలిచారు. బీఆరెస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి ఏకంగా బీఆరెస్‌కు చెందిన చైర్మన్‌ను గద్దె దించారు. ఈ నియోజ కవర్గంలో బీఆరెస్ ఎంపీటీసీలు, ఎంపీపీలు ఇప్పటికీ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. ఇక్కడ బీఆరెస్ అభ్యర్థికి భంగపాటు తప్పడం లేదు. దేవరకద్ర నియోజకవర్గంలో కూడా బీఆరెస్ ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. ఇప్పటికే చాలా మంది బీఆరెస్ ఎంపీటీసీలు ఎమ్మెల్యే మధుసూ దన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. మక్తల్ నియోజకవర్గం కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెంటే బీఆరెస్‌కు చెందిన సభ్యులు ఉన్నారు. నారాయణ పేట కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో బీఆరెస్‌కు చెందిన ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇతర పార్టీల సభ్యులు కాంగ్రెస్ పార్టీ కే జై కొడుతున్నారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గం సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తుం డటంతో ఇక్కడ బీఆరెస్ తుడిచిపెట్టుకు పోయింది. ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాల్లో రెండు స్థానాల్లో బీఆరెస్ ఎమ్మెల్యేలు ఉండగా మిగతా 12 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డి గెలుపు సునాయాసంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే నేతలు పార్టీని విడిచిపెట్టిపోయినా కార్యకర్తలు ఉంటారని బీఆర్ఎస్ నేతలు ధీమాగా ఉన్నారు. అయితే ద్వితీయ శ్రేణి నేతలు కూడా పార్టీ వీడు తూండటం.. ఆ పార్టీకి సమస్యగా మారుతోంది. ఉనికి సమస్యగా మారినా ఆశ్చర్యం లేదన్న వాద న వినిపిస్తోంది. ఆందుకే ఆర్థికంగా గట్టి ప్రయత్నం చేసే అభ్యర్థికి బీఫాం ఇచ్చారు. అధికారం లేకపోవడం వల్ల ఆర్థికి బలంతో నెట్టుకు రావడం కష్టమన్న అంచనాలు కూడా ఉన్నాయి.

# అందుబాటులోకి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్

**హైదరాబాద్, క్విక్ టుడే :**

హైదరాబాద్ రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. ఫలితంగా ట్రాఫిక్ జామ్ కూడా ఎక్కువే అవుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరవాసులు ఒకచోట నుంచి మరొక చోటికి ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. మెట్రోలాంటి రవాణా సదుపాయాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ కూడా ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ముఖ్యంగా పాత హైదరాబాద్ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు విపరీతంగా ఉన్నాయి. ప్యారడైజ్ కూడలి నుంచి డెయిరీ ఫామ్ రోడ్డు వరకు దూరం తక్కువే అయినప్పటికీ కంటోన్మెంట్ ఇరుకుదారుల మీదుగా ప్రయాణం చేయాలంటే ప్రయాణికులకు నరకం.ఈ ట్రాఫిక్ కష్టాల నుంచి బయటపడేందుకు ప్రభుత్వం ఇటీవల 4.650 కిలోమీటర్ల పొడువునా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ను ప్రభుత్వం నిర్మించనుంది. ఇది పూర్తయితే దేశంలోనే అతిపెద్ద డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణంతో తెలంగాణ రికార్డు సృష్టిస్తుంది. మొట్టమొదటి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ మనదేశంలో మహారాష్ట్రలోని నాగ్ పూర్ ప్రాంతంలో నిర్మించారు. నాగ్ పూర్ లోని వార్త రోడ్డులో 3.14 కిలోమీటర్ల విస్తీర్ణంలో దీనిని నిర్మించారు. మొదటి అంతస్తులో రహదారి, ఆ తర్వాత అంతస్తులో మెట్రో నిర్మించారు.. ఇందులో మూడు స్టేషన్లు ఉన్నాయి. అప్పట్లోనే ఇది గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కింది.డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ ను ఉమ్మడి రాష్ట్రంలోనే నిర్మించాలని ప్రతిపాదించారు. మెట్రో మొదటి దశలో పారడైజ్ నుంచి ప్యాట్ని సెంటర్ వరకు ఉన్న ఫ్లైఓవర్లను మొత్తం తొలగిస్తారు. వాస్తవానికి ఈ మార్గం చాలా ఇరుకుగా ఉంటుంది. ఫ్లై ఓవర్ల నిర్మాణంతో మరింత ఇరుకై పోయింది. వీటిని తొలగించి ఆరు వరుసలలో రహదారి, ఆపైన మెట్రో నిర్మించాలని అప్పటి అధికారులు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఫ్లై ఓవర్లను కూల్చకుండానే పక్కనుంచి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సూచించడంతో అది నిర్మాణానికి నోచుకోలేదు. ఇక మహారాష్ట్రలోని వార్ధా రోడ్డులో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి చొరవతో నిర్మించారు. ఇక నగరాలలో జాతీయ రహదారులపై ఎక్కడ ఫ్లై ఓవర్లు నిర్మించే ఆలోచన ఉన్నా.. అక్కడ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ ను పరిశీలించాలని అధికారులను ఇటీవల ఆయన ఆదేశించారు. ఇక ప్రస్తుతం ప్యారడైజ్ కారిడార్ పూర్తయిన తర్వాత.. హయత్ నగర్, పటాన్ చెరువు ప్రాంతాల్లో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించే అవకాశం ఉంది.

## 2034 నాటికి ట్రిలియన్ డాలర్లకు రియల్టీ: క్రెడాయ్

**న్యూఢిల్లీ :** దేశీయ రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోతున్నది. 2034 నాటికి దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని రియల్‌ఎస్టేట్ బాడీ క్రెడాయ్ అంచనావేస్తున్నది. ఇదే క్రమంలో 2047 నాటికి 5.17 ట్రిలియన్ డాలర్లను అధిగమించనున్నదని పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్ సైజు రూ.24 లక్షల కోట్లు(300 బిలియన్ డాలర్లు)గా ఉన్నదని తెలిపింది. వీటిలో రెసిడెన్షియల్ మార్కెట్ రేషియో 80 శాతంగా ఉండనుండగా, కమర్షియల్ రంగ వాటా 20 శాతమని శనివారం విడుదల చేసిన 'బిల్డింగ్ వికసిత్ భారత్' నివేదికలో పేర్కొంది.దేశీయ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న రియల్ ఎస్టేట్ రంగం వచ్చే పదేండ్లలో ఎన్నో రెట్లు పెరగనున్నదని తెలిపింది. 2033-34 ఆర్థిక సంవత్సరం నాటికి దేశ జీడీపీలో 13.8 శాతం వాటాతో 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటున్నదని అంచనావేసిన నివేదిక..2047 నాటికి జీడీపీలో 17.5 శాతం వాటాతో 5.17 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటున్నదని పేర్కొంది.గృహాల్లో రూ.45 లక్షల పై ధర కలిగిన ఇండ్ల వాటా 61 శాతంసరాసరిగా ప్రతియేటా గృహ స్థలాలు 11 శాతం పెరగనున్నాయి.



# సీఎం సొంత జిల్లాలో మొదలైన తాగు నీటి సమస్యలు

- గ్రామాలలో అప్పుడే మొదలైన తాగు నీటి కష్టాలు..
- నాలుగైదేండ్ల తర్వాత మళ్లీ మహిళలకు నీటి తిప్పలు..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18**
సీఎం సొంత జిల్లా వికారాబాద్ లో మొదలైన నీటి సమస్య.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో లేని తాగు నీటీ కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే మొదలైయ్యాయి.నీటి కటకటతో నాలుగు నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.నాలుగైదేండ్ల తర్వాత తాగునీటి సమస్య మళ్ళీ మొదలైందని ప్రజలు.. వాపోతున్నారు. గత ప్రభుత్వ హాయంలో ఎన్నడూ ట్యాంకర్ల కోసం ఎదురు చూడలేదని, ఇప్పుడు మాత్రం ఎదురుచూడాల్సి వస్తున్నదని చెబుతున్నారు. మార్చిలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెల ల్లో తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. మున్ముందు ఎండలు ముదురుతాయని, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లాలో ఎక్కడ చూసినా నీటి సమస్యలే**

వికారాబాద్ జిల్లాలో ఎక్కడ చూసినా నీటి సమస్యలే కనిపిస్తు న్నాయి. ఎన్నికలలో ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు తాగునీటి సరఫరాను మెరుగు పరుస్తున్నామని చెప్తున్నారు.. కానీ ఆచరణలో మాత్రం అడుగుపడటం లేదు. అధికారుల మాటలకు పొంతన లేకుండా పోతోంది. ప్రజలు బిందెడు నీటి కోసం.. బండెడు కష్టం పడాల్సి వస్తోంది. వేసవిలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా వాసులు నీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు.

**నీటిఎద్దడి ప్రాంతాలను గుర్తించలేని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు..**

నీటిఎద్దడి ప్రాంతాలను గుర్తించలేని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,వేసవికి ముందే జిల్లాలో తాగునీటి సమస్య నెలకొంది. భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గుముఖం పట్టడం.. నీటి వనరులు వట్టిపోతుండటంతో గ్రామాలు, గిరిజన తండాల్లో తాగునీటి కొరత ఏర్పడుతోంది. దీనికితోడు గ్రామాల్లోని చేతిపంపులు పనిచేయకపోవటం, మరమ్మతులకు సైతం నోచుకోకపోవటంతో నీటి సమస్యకు దారితీస్తోంది. ప్రజలు తాగునీటి కోసం వ్యవసాయ బోరుబావులను ఆశ్రయిస్తున్నారు.వివిధ గ్రామంలోని పలుచోట్ల ప్రజలు తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగారంటే నీటి సమస్య ఎంత తీవ్రంగా తెలుస్తోంది.

**గ్రామాల్లో ట్యాంకర్లు ఉన్న ప్రజలకు నీరు అందించడంలో సున్నా...**

గ్రామాలలో వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా నీటి సరఫరా కొరకై గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలకు ట్యాంకర్లను అందజేసింది .అధికారులు మాత్రం సమస్యలతో అల్లాడుతున్న ప్రజలను పట్టించుకోకుండా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అందించకుండా జాప్యం చేస్తున్నారని వివిధ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏం చేస్తున్నావ్ ప్రజలకు అవసరమైన నీరు అందించే ట్యాంకర్లు, అధికార పార్టీ నాయకుల అవసరాలకు పనిచేస్తున్నాయని ప్రజలు కాబోతున్నారు.
మిషన్ భగీరథ నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ సరైన సమయానికి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను నింప నింపడంలో నిర్లక్ష్యం వహించడం కాకుండానే ఉన్న నీరును కాస్త ఎక్కడైతే అక్కడ సప్లై చేయకుండా నీటి కొరత లేని చోట నీటిని వృధాగా వదిలి పెడుతున్నారు. ఇలా అధికారులు లైన్మెన్ నిర్లక్ష్యం వహించడం వల్లే మిషన్ భగీరథ నీరు అంతా వృధా అవుతుందని ప్రజల వాపోతున్నారు.. మిషన్ భగీరథ వాటర్ ని ఎక్కడైతే సక్రమంగా నీటిని వినియోగించుకుంటున్నారో అక్కడ నీటి సమస్య ఏర్పడడం లేదు అంటే కొన్నిచోట్ల అధికారుల లోపం వల్లనే ఈ నీటి సమస్య ఏర్పడుతుందని సమాచారం ఉందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

**రిపేర్ లో ఉన్న సింగిల్ ఫేస్ మోటర్లు బాగు చేయించి అందుబాటులో తీసుకురావాలి**

నీటి సమస్యలు తలెత్తకుండా సింగిల్ ఫేస్ మోటర్లు బిగించినప్పటికీ కొన్ని చోట్ల అవి పూర్తిగా పాడైపోయి ఉన్నాయి... వాటిని బాగు చేయించే నాథుడె లేడు జిల్లాలోని ప్రతి గ్రామంలో సింగిల్ ఫేస్ మోటర్లు వాడ వాడలో ఉన్నాయి అవి ఖరాబై ఏళ్లు గడుస్తున్న వాటిని బాగు చేయించే అధికారులు మాత్రం జాప్యం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లో ఉన్న సింగిల్ ఫేస్ మోటార్లను బాగు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలి.అలాగే సింగిల్ పేస్ మోటార్లు లేని వా కాలనీలలో నీటి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసి ప్రజల నీటి ఇబ్బందులను అరికట్టాలని..జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## నవోదయలో ఉద్యోగుల భర్తీ ప్రకటన

**కొండమల్లేపల్లి.** భారీగా జీతంనవోదయ విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది.ఇంటర్నెట్ డెస్క్, ప్రభుత్వ కొలువుల కోసం ఎదురుచూస్తున్న వారికి గుడ్‌న్యూస్. దేశంలోని నవోదయ విద్యాలయాల్లో బోధనేతర (నాన్ టీచింగ్) సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ వెలువడింది. దేశంలోని 1,377 నాన్ టీచింగ్ సిబ్బంది భర్తీకి నవోదయ విద్యాలయ సమితి దరఖాస్తులు స్వీకరించనుంది. ఉద్యోగ స్థాయిని బట్టి భారీ వేతనాలు అందించను న్నారు.అర్హులైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల తేదీ, పరీక్ష తేదీలను ఇంకా ప్రకటించలేదు.ఉద్యోగ ఖాళీల వివరాలివే: ఫిమేల్ స్టాఫ్ నర్స్ పోస్టులు 121 కాగా, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ 5బీ ఆడిట్ అసిస్టెంట్ 12బీ జూనియర్ ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్ 4బీ లీగల్ అసిస్టెం ట్ 1, స్టెనోగ్రాఫర్ 23, కంప్యూటర్ ఆపరేటర్ 2, క్యాటరింగ్ సూపర్‌వైజర్ 78, జూనియర్ సెక్రటేరి యట్ అసిస్టెంట్ 381, ఎలక్ట్రీషియన్ కమ్ ప్లంబర్ 128,ల్యాబ్ అటెండెంట్ 161, మెస్ హెల్పర్ 442, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ 19 చొప్పున పోస్టులను భర్తీ చేస్తారు.అర్హత: పోస్టును అనుసరించి 10వ తరగతి, 12వ తరగతి, సంబంధిత విభాగంలో డిప్లొమా, బ్యాచిలర్స్ డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని చేసిన అనుభవం ఉండాలి.పోస్టుల వారీగా వేతనాలు ఇలా ఫిమేల్ స్టాఫ్ నర్స్ (లెవెల్-7) వేతనం రూ.44,900 - రూ.1,42,400 కాగాబీ అసి స్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఆడిట్ అసిస్టెంట్, జూనియర్ ట్రాన్సిలేషన్ ఆఫీసర్, లీగల్ అసిస్టెంట్ పోస్టులకు రూ.35,400-1,12,400బీ స్టెనోగ్రాఫర్, కంప్యూటర్ ఆపరేటర్, క్యాటరింగ్ సూపర్‌వైజర్, రూ.25,500-81,100బీ జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ (హెచ్‌క్యూ/ఆర్‌వో క్యాడర్), జూనియర్ సెక్రటేరి యట్ (జేఎన్‌వీ క్యాడర్),ఎలక్ట్రీషియన్ కమ్ ప్లంబ ర్ రూ.19,900-63,200, ల్యాబ్ అటెండెంట్, మెస్ హెల్పర్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ కొలువులకు రూ 18,000-56,900 చొప్పున వేతనం ఇవ్వనున్నా రు.ఎంపిక విధానం: రాత పరీక్ష, ట్రేడ్/ స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. పరీక్ష హిందీ, ఇంగ్లిష్‌లో మాత్రమే ఉంటుంది. తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు.దరఖాస్తు ఫీజు: జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1500(ఫిమేల్ స్టాఫ్ నర్స్ పోస్టులకు) రూ.1000 (ఇతర పోస్టులకు). ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.500.తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలివే. అనంతపురం, కాకినాడ, నెల్లూ రు,గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖ పట్నం, హైదరాబాద్, మహబూబ్‌నగర్, నిజామా బాద్, ఖమ్మం, కరీంనగర్, ఉద్యోగాల కోసం అభ్య ర్థులకు విద్యార్హతలు, వయో పరిమితి, రిజర్వే షన్లు, పోస్టుల వారీగా పరీక్ష ఎన్ని మార్కులకు ఉంటుంది? తదితర పూర్తి వివరాలను ఈ కింది పీడీఎఫ్‌లో తెలుసుకోవచ్చు.

## పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఐపిఎస్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపు అనగా తేదీ 18.03.2024 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో 10 వ తరగతి పరీక్షా



కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఐపిఎస్ గారు ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ ను అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షలు రాయడానికి హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా సమాధానాలు రాయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు మరియు విద్యార్థులు పోలీస్ వారి సూచనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయబడతాయి.ముందుగానే వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది.పరీక్ష రాయడానికి హాజరయ్యే విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరిగుతుంది. గేటు మూసివేసిన తర్వాత ఎవ్వరినీ లోపలికి అనుమతించరు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్స్ నకు కూడా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు. పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే దగ్గరలోని పోలీసు వారికి సమాచారం అందించాలి.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం

## బ్లాక్ మెయిల్ రాజకీయాలు

**హైదరాబాద్:** బిఆర్ఎస్ చీఫ్, మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవితని మోడీ ప్రభుత్వం ఈడీనీ అడ్డంపెట్టుకొని చేసిన అక్రమ అరెస్ట్ అని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. దీన్ని బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణలో బిజెపి కుటిల ఎత్తుగడలకు తలొగ్గకుండా, విశాల తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారితో ఎన్నికల పొత్తుకు సమ్మతించకుండా, అదేస్థాయిలో ఉన్న బిజెపి-కాంగ్రెస్ వ్యతిరేక లౌకిక జాతీయ పార్టీ అయిన బీఎస్పీ తో పొత్తుకు చేతులు కలిపిన కొన్ని గంటల్లోనే మోడీ బ్లాక్మెయిల్ పాలిటిక్స్ కు తెర తీశాడని ఆయన ఆరోపించారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికం. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టడం తప్ప మరొకటి కాదన్నారు. ఇలాంటి అక్రమ అరెస్ట్ ల తో అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. బెదిరితే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఈ దుశ్చర్య కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుదుర్చుకున్న లోపాయకారి ఒప్పందంలో భాగమేనని ఆయన వెల్లడించారు. ఈడీతో బిజెపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేయించిన ఈ అక్రమ అరెస్ట్ ను తమ ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించి ఈ రెండు దోపిడీ దొంగల పార్టీలకు రేపు జరగబోతున్న భారత పార్లమెంట్ ఎన్నికల్లో తిరగబడి ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. దేశంలో మోడి పాలన నాటి నాజీల నియంతృత్వం కన్నా ఘోరంగా ఉందని మండిపడ్డారు. మొన్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా, నిన్న హేమంత్ సోరెన్, నేడు కల్వకుంట్ల కవిత, రేపు నువ్వో నేనో అన్నారు. అందుకే తెలంగాణ సమాజం, యావత్తు దేశం బీజేపీ-కాంగ్రెసులను తక్షణమే తిరస్కరించాల్సిన అవసరం ఉందని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. అయితే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కవితకు ముడుపులు ముట్టినట్లు ఈడీ వద్ద సాక్ష్యాలున్న ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రవీణ్ కుమార్ 2023లో ట్వీట్ చేసినట్లు కాంగ్రెస్ ఫ్యాన్స్ గుర్తుచేస్తున్నారు. బిజెపితో కెసిఆర్ చీకటి ఒప్పదం కుదుర్చుకున్నారని ఆరోపించినట్లు చెబుతున్నారు.

### శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాభవాని అమ్మవారి వార్షిక భోనాల మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవి కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాభవాని అమ్మవారి వార్షిక భోనాల మహోత్సవ వేడుకల్లో లింగంపల్లి కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్ స్థానిక కాలనీ వాసులతో కలిసి పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవి కుమార్ యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుణశేఖర్, బాబు, సత్య కుమార్ ,ధర్మరాజు, అశోక్ ,శ్రీను, మహేష్ ,సురేష్, మురళి, ఎమ్.అశోక్ ,రాజు, రమేష్ , రజినీకాంత్ , మహేందర్ ,కిట్టు, సాయి, భక్తులు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కోడ్ కూసింది ఫ్లెక్సీ తొలగింది





**మార్చి 17: అనంతగిరి** లోక్ సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం శనివారం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఆరోజు నుండి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల నిబంధనలప్రకారం ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఎలాంటి వాల్ రైడింగ్ లు గ్రామాలలో ఉండవద్ద ఈ సందర్భంగా ఆదివారం అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో కార్యదర్శి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వాటిని తొలగించారు.ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు నిర్వహించిన కోడ్ కు లోబడే చేపట్టాల్సి ఉంది.గ్రామంలో కాంగ్రెస్ వివిధ పార్టీ పెక్సీలను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగిస్తూ ఎన్నికల కోడ్ ప్రకటబందిగా పాటిస్తున్న దృశ్యం ఇది

## కోడ్ వచ్చింది ముసుగు పడింది




**మార్చి 17: అనంతగిరి** సార్వత్రిక సమరం నేపథ్యంలో శనివారం నుంచి ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది వెంటనే అప్రమత్తమైన రెవెన్యూ అధికారులు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ యంత్రాంగం గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల రహదారుల వెంట గోడ పత్రికలు పెక్సీలను తొలగింప జేశారు. అనంతగిరి బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి ఇలా ముసుగు వేయించారులి

## ఎన్నికలకు ఇక మేం కూడా సిద్ధమే

**అమరావతి,:** ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో అందుకు తాను సిద్ధం'.. అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలకు సంబంధించి సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ సీట్లకు, 25 లోక్ సభ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నటు పేర్కొంది. ఈ ఎన్నికలను ఏడు దశల్లో నిర్వహించనుండగా, ఏపీలో ఎన్నికలు నాల్గో విడతలో నిర్వహించనున్నట్లు సీఈసీ తెలిసింది.

## కుమ్మరులకు నామినేటెడ్, కార్పొరేషన్ పదవులు ఇవ్వాలి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు తోటపల్లి కిరణ్



**కొండమల్లేపల్లి.** కుమ్మరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, దేవర కొండ నియోజకవర్గం కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు తోటపల్లి కిరణ్ అన్నారు.ఈ సందర్భం గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరుల సమస్య లు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం దేవర కొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ గారి ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలలో తెలంగాణలో కుమ్మరులకు ఏనాడు కూడా చట్ట సభలలో చోటు దక్కలేదని అన్నారు. కుమ్మరులు ఆర్థికంగా ,రాజకీయంగా,సామాజికంగా, వృత్తి పరంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా చాలా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరులకు చట్టసభలలో స్థానం కల్పిస్తే మా కులం యొక్క వెనుకబాటును, మాకు జరిగే నష్టాన్ని మాకు కావలసిన కోరికలను చట్టసభలలో నిరూపించుకోవడానికి మా గొంతును వినిపించు కోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా కులానికి నామినేటెడ్ పోస్టులు ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారని గుర్తు చేశారు. కుమ్మరులు ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రె స్ పార్టీ గెలుపుకు అధిక మొత్తంలో పని చేశారని గుర్తు చేశారు. మా కులాన్ని గుర్తించి కార్పొరేషన్ లో పదవులు కల్పిస్తే వచ్చే పార్లమెంటు ఎన్నికల లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కుమ్మరులకు నామి నేటెడ్ ,కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని కుమ్మర వృత్తిదారులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని ,ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని, కుమ్మరు లను బీసీ బీ నుండి బీసీఏ కేటగిరీలో చేర్చాలని, కుమ్మర్ల అన్ని రకాల వృత్తిదారులకు వృత్తిపరమైన జీవోలు సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు గ్రామ దేవాలయాలలో కుమ్మరులోనే పూజారుగా నియమించి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుమ్మరి వృత్తిదారులకు నెలకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు.ప్రతి మండ ల కేంద్రంలో సంఘ భవనాలు నిర్మించాలని అన్నా రు. కుమ్మరులకు కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు ఎలిమి నేటి సాయి, తోటపల్లి శ్రీనివాస్, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము ,మాజీ ఎంపిటిసిలు ఘనపురం వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సైదులు, మాడుగుల యాదగిరి,నాయకులు బొడ్డు పల్లి శంకర్, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి మల్లేష్,ఏరుకొండ తిరుప తయ్య,గణపురం యాదయ్య ,నెల్లికంటి దామోదర్,మేడిపల్లి జంగయ్య, ఏరు కొండ సైదులు,ఏరుకొండ సురేష్, ఏరుకొండ మల్లే ష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు నిలిపివేయడానికి కారణం - అధికార పార్టీ నాయకుల బెదిరింపులే...

**జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జనరల్ సెక్రటరీ ఎస్.ఎస్.ఎమ్. హూస్పైని**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18** గ్రామంలో సాగు చేసిన పంట పొలాలకు సాగునీరు అందించకుండా తూము లేపకుండా కొందరు అధికార పార్టీ నాయకులు అధికారులను బెదిరించినందుకే తూము లేపడం లేదు అని వికారాబాద్ జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జనరల్ సెక్రటరీ ఎస్.ఎస్.ఎమ్. హూస్పైని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ అక్కమ్మ చెరువు ఆయకట్టు పరిధిలో 300 ల ఎకరాలలో రైతులు.. వరి పంట సాగు చేయడం కోసం గత నెల రోజుల క్రితం గ్రామ పెద్దల సమక్షంలో రూములేపి సాగునీటి సరఫరా చేయడం జరిగింది. రైతులందరూ పొలాలను చదును చేసి వరి నాట్లు కూడా నాటారు. ఇంతవరకు బాగానే ఉంది. గత కొన్ని రోజులుగా వారి స్వార్థం కోసం కొందరు అధికార పార్టీ నాయకులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు ఫోన్ చేసి మేము అధికార పార్టీ నాయకులం మాకు సమాచారం ఇవ్వకుండా తీర్మానం లేకుండా తూము ఎలతీస్తారు. రైతులకు సాగునీరు ఎలా సరపర చేస్తారని బెదిరింపులకు గురి చేయడంతో ఇరిగేషన్ అధికారులు తూము తీయడానికి భయపడి నీటిని సక్రమముగా విడుదల చేయకపోవడంతో పంటలకు సాగునీరు అందక 15 రోజుల నుండి పంటలు మొత్తము ఎండి పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.ఇప్పుడు పంచాయత్ రాజ్ స్పెషల్ ఆఫీసర్ పీరియడ్ కాబట్టి ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్ పర్మిషన్ ఉంట్టే సరిపోతుంది.అన్నారు. ఏది ఏమైనా అందరి మధ్యలో రైతులు బలవుతున్నారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సంభందిత అధికారులు స్పందించి భయభ్రాంతులకు పాల్పడుతున్నన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు వెనువెంటనే సాగునీరు అందించాలని అధికారులను కోరారు..

## సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో మరో వ్యక్తి బలి

**ఆసిఫాబాద్ జిల్లా** వాంకిడి మండలం పీప్పర్ గొంది గ్రామానికి చెందిన రాథోడ్ చంద్రకాంత్ ఈ నెల 5వ తేదీన తక్కువ ధరకు కారు అమ్మబడును అనే ప్రకటన ఫేస్ బుక్ లో చూసి ఆ ప్రకటనకు లైక్ కొట్టడంతో నాకు ఈ నెంబర్ 8579861593 నుండి రామ అగర్వాల్ ఆర్మీ ఆఫీసర్ పెరు మీద ఫోన్ చేసి మీకు కారు కావాలా అని చెప్పి కేవలం రూ.1,35,000 లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు. అదే రోజు సాయంత్రం 4గంటలకు మళ్లీ పోన్ చేసి ట్రాన్స్పోర్ట్ ఛార్జ్ అని రూ.3వేలు పంపండి అని చెప్పడంతో ఆయన ఇచ్చిన అకౌంట్ నెంబర్ 8961552021 గూగుల్ పే ద్వారా చెల్లించాడు.. తేదీ 6-03-24 రోజున మళ్లీ ఫోన్ చేసి కంటైనర్ కోసం రూ. 5 వేలు, ఆపై రూ. 11 వేలు, రూ. 11,900 వేలు, మరల డాక్యుమెంట్ చార్జెస్ అని రూ 21,500, రూ.36,999, రూ.58 వేలు, రూ.19,500, రూ.18,500, రూ.2000, రూ.58,000, మొత్తం అతని ఖాతాలో రూ. 1,43,498 లక్షలు జమ అయ్యాయి. మరలా రూ.61,000 పంపమనగా చివరికి నా దగ్గర డబ్బులు లేవు అని చెప్పడంతో అతని పోన్ కట్ చేశారు. బాధితుడు మోసపోయామని గ్రహించిన బాధితుడు వాంకిడి పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై వాంకిడి పోలీస్ స్టేషన్ లో సైబర్ క్రైమ్ కేసు నమోదైందని వాంకిడి ఎస్సై సాగర్ తెలిపారు. సోషల్ మీడియా పోస్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని.. ఒకటికి రెండు సార్లు తనిఖీ చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- కోదాడ డివిజన్ లో 17 పరీక్ష కేంద్రాలు**
**- పరీక్షకు హాజరుకానున్న 3285 మంది విద్యార్థులు**
**- విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు...**
**- పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్ నిషిద్ధం.... అనుమతి లేదు - కోదాడ,అనంతగిరి,మునగాల, చిలుకూరు, నడిగూడెం మండలాల ఎంఈఓ సలీం షరీఫ్....**



మార్చి 17: అనంతగిరి

కోదాడ డివిజన్ లోని కోదాడ అనంతగిరి చిలుకూరు మునగాల నడిగూడెం మండలాల్లో నేటి సోమవారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ మండలాల విద్యాధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. ఐదు మండలాల్లో 17 సెంటర్లలో మొత్తం 3285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1715, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 1570 ఉన్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా కోదాడ మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలలు 26 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుండి 656 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి1442 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలల నుండి 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ప్రవేట్ పాఠశాలలు లేవని మొత్తం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని వీరిలో సగం మంది త్రిపురవరం సెంటర్ లో మిగతావారు కోదాడ సెంటర్లలో పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. నడిగూడెం మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాల ఉందని వీటిలో ప్రభుత్వ పాఠశాలల నుండి 310 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మునగాల మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు 4 ప్రైవేట్ పాఠశాలల ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల నుండి 297 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానునట్లు తెలిపారు. మునగాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిలుకూరు మండలంలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు ఒకటి ప్రైవేట్ పాఠశాల ఉందని ప్రభుత్వ పాఠశాలల నుండి 255 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. చిలుకూరు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిన్టెంట్, డిపార్ట్మెంట్ అధికారి ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ ను నియామకం చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరికీ సెల్ఫోన్ అనుమతి లేదని అధికారులకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదని చెప్పారు విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు

## రైస్ మిల్లర్ల దోబడిని అరికట్టాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు**



**నేరేడుచర్ల** ఆరుకాలం పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయ నాయుడు ప్రశ్నించారు. ఆదివారం నాడు సిపిఐ అనుబంధం సంఘా లైన మహిళా మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి మరియు ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్ లు కలిసి పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారని, నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపుతూ భూగర్భ జలాలు ఎండిపోయిన రైతులు మాత్రం తమ పంట కాపాడు కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని తీరా పంట చేతికి వచ్చేసరికి మిల్లర్లు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని,రోజు రోజుకి గిట్టుబాటు కల్పించడంలో నెలలు సిండికేట్ వ్యాపారం చేస్తూ రైతులు కల్పించడంలో మిల్లర్లు సిండికేట్ వ్యాపారం చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారని,పండించిన పంటను రైస్ మిల్లర్లు కమిషన్ వ్యాపారుల వద్దకు తీసుకుపోగ వారు మాత్రం పండించిన పంటకు రోజుకో రేటు కేటాయిస్తూ 100 నుండి 200 ధర తగ్గింపు చేయడమే కాకుండా...సాయంత్రం ఐతే 300- 400 కోత విధిస్తున్నారని మిర్యాలగూడ పరిది లోని రైస్ మిల్లర్లు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ప్రతిరోజు ఒక క్వింటా కి 200 రూపాయల ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారు...గత కొద్దిరోజులుగా. ధాన్యం కొనుగోలు ప్రారంభం అయిన దగ్గరనుండి మహేంద్ర ఛింట్లు, %ఎమీ% రకాలకి క్వింటాల్ కి 2700 నుండి మొదలుకొని నేటి వరకు 2300 ధర కొనుగోలు చేస్తున్నారని.ఇంతేకాదు ఇక సాయంత్రం ఐతే చాలు దొరికిందే అదనుగా భావించిన మిల్లర్లు ధాన్యం లో పచ్చ గింజలు ఉన్నాయి,తేమ ఎక్కువగా ఉన్నది అని సవా లక్ష కారణాలు చూపి తెచ్చిన ధాన్యంన్ని ఇంటికి పంపిస్తున్నారని,మిల్లర్లు ఇలాంటి మోసపూరిత మాటలతో రైతుల నడ్డి విరుస్తున్నారని క్వింటాల్ కి 300- 400 కోత పెట్టి 2100 నుండి 2250 మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారు 100 రైస్ మిల్ అసోసియేషన్స్ ఉండగా సగానికి పైగా మిల్లులో ధాన్యం కొనుగోలు చెయ్యడం లేదని ..ఇదే అదునుగా భావించిన మిగతా మిల్లర్లు వారికి నచ్చిన ధరకు కొనుగొలు చేస్తున్నారని, ఈ యాసంగి సీజన్ లో సాగర్ ఆయకట్టు కింద సాగు నీరు లేక కొద్దో గొప్పో బోర్లు,బావుల కింద వరి సాగు చేసి పంట మధ్యలో బోర్లు బావులు ఎండిపోయి నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోయాయ ని వేల రూపాయలు అప్పులు చేసి కొత్త బోర్లు వేసి,ఉన్న బోర్లను కడిగించి,నీరు అందక కాలిపోయిన మోటార్లు బాగు చేయించి ఇన్ని ఆయాసప్రాయాసలు పడి పండించిన పంటను అమ్మడానికి రైసు మిల్లులకు తీసుకు వెళ్తే సవా లక్షల సాకులు చెబుతూ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నా అని అన్నారు.గతం లో ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారులు గిట్టుబాటు ధర కల్పించడంలో మిల్లర్లతో మాట్లాడి న్యాయం చేశారని అదే న్యాయం ఈరోజు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు

## డోలాహకరణ వేడుకలో పాల్గొన్నఎఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి :



**పెబ్బేర్ : మార్చి 18:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ఎల్లారెడ్డి కుమారుడు సునీల్ రెడ్డి కూతురి డోలాహరణ వేడుక లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి కోఆర్డినేటర్ పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్ వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ రామేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుపల్లి మహేశ్వర్ రెడ్డి సాయి రెడ్డి రాంపురం సహదేవుడు తోమాలపల్లి కృపాకర్ రెడ్డి జానంపేట మహేశ్వర్ రెడ్డి పాల్లెం జగదీశ్వర్ రెడ్డి గోపాల్ పేట్ ప్రధాన కార్యదర్శి జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఏఐపిసీ జిల్లా కోఆర్డినేటర్ వంశీ పాతపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బరాస పార్టీకి గుడ్ బై చెప్పిన తాటిపాముల యంపిటిసి కాంగ్రెస్ లో చేరిన యంపిటిసి :



**వనపర్తి మార్చి 18:** శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ ఎంపీటీసీ శ్రీమతి అంకె పార్వతమ్మ ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామ మండల నాయకుల సమక్షంలో ఎంపిటిసి తోపాటు మండల బరాస పార్టీ ప్రధాన కార్యదర్శి అంకె వెంకటయ్య మాజీ సర్పంచ్ గంధం బజారు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు.బరాస పాలనలో యంపిటిసి లకు ఎలాంటి గుర్తింపు లేదని ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేడు కాంగ్రెస్ పార్టీ తమను గుర్తించి ప్రాధాన్యత కల్పించడం సంతోషదాయకమని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో బీరం రాజశేఖర్ రెడ్డి సత్య శీలా రెడ్డి గంధం రాజశేఖర్ కురుమన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ది స్మైలీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల మసీదు బండ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది స్మైలీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సర్వే నంబర్100 మియాపూర్ లో స్టెటస్కో ఉన్న ప్రభుత్వ భూమి లో అక్రమంగా 5 నుండి 6 అంతస్తుల నిర్మాణాలపై, దాదాపు 10 కోట్ల విలువైన ప్రజల ఆస్తిని కాపాడి నిర్మాణాలు కూల్చివేయాలి - జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి



**శేరిలింగంపల్లి మియాపూర్**

మియాపూర్ డివిజన్ పరిధిలో గల సర్వే నంబర్100 హైకోర్టు ప్రభుత్వ భూమిగా తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు స్టెటస్కో తీర్పు ఇచ్చింది. హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న ఈ భూమిని కాపాడ్డంలో వైఫల్యం చెందిందని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. లోకాయుక్త మెట్టికాయలు వేసినా అధికారులు నిద్రమత్తు వీడడం లేదని ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే ఫిర్యాదు వచ్చాక కూడా చర్యలు తీసుకోని అధికారులను ఏమనాలో కావడం లేదని ఆయన మండిపడ్డారు. అధికారులు ప్రలోభపడ్డారనే అనుమానాలు రాక తప్పడం లేదని మియాపూర్, ప్రశాంత్ నగర్ లో నిర్మిస్తున్న పై నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని 'జనం కోసం'అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మిత్ర స్నేహానికి ఆర్థిక సహాయం



**పెబ్బేర్ :మార్చి18:** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామం కురుమూర్తి అనే బాల్య మిత్రుడు తను అనారోగ్యం కారణంగా అతని కూతురికి పెళ్లి చేయడానికి బాల్య మిత్రులందరు కలసి మూడు లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.మిత్ర బృందం అందరు గాంధీ హై స్కూల్ కొల్లాపూర్ లో చదువుకున్నారు.ఇందులో భాగంగా జగదీష్ %జ×% గచ్చిబోలి ప్రభాకర్ ఏవో సురేష్ హెచ్ సి వెంకటరమణ రెడ్డి గాండ్ల శంకర్ డాక్టర్ భీమా నాయక్ మరియు మిగతా మిత్రులు 1987 10%ష్ర% క్లాస్ బ్యాచ్ గాంధీ హై స్కూల్ వారు ఆర్థిక సహాయం అందిచారు. ఇది తెలుసుకున్న గ్రామ పెద్దలు వారి టెన్త్ క్లాస్ స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నాడనే విషయాన్ని తెలుసుకొని కూతురు వివాహానికి మూడు లక్షలు సహాయం చేయడం ఎంతో గర్వించే విషయమని 1987 గాంధీ హై స్కూల్ లో చదివిన బ్యాచ్ మిత్ర బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.

## డబ్బా గ్రామపంచాయతీ బారెగుడ లో యువకుల శ్రమదానం



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామపంచాయతీ పరిధిలోని బారెగుడ ధరంపల్లి రోడ్డు గత కొన్ని నెలలుగా చెడిపోయి గుంతలు ఏర్పడడంతో రెండు గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఅధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు అవేదన చెందుతున్నారుబారెగుడ దరంపల్లి గ్రామాల మధ్య ఎడ్ల బండ్లు బైక్ లు వెళ్లలేని పరిస్థితి దాపురించింది అని స్థానిక ప్రజలు వాపోతున్నారుఈ విషయం తెలుసుకున్న బారెగుడ గ్రామానికి చెందిన సొన్లే వినోద్ అధ్వర్యంలో ట్రాక్టర్ ద్వారా మోరం వేస్తూ రోడ్డుకు ఇరువైపులా గుంతలు పూడుస్తూ శ్రమదానం చేపట్టారుఈ కార్యక్రమంలో గ్రామస్థులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఇటిక్యాల గ్రామంలో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి



**కొలిమిగుండ్ల, మార్చి 17, (న్యూస్ 9):** కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల గ్రామంలో అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఇండ్ల పథకంలో భాగంగా గ్రామ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి నిరుపేద లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి అన్నారు.

# టీడీపీ కండువా కప్పుకున్న అబ్దుల్లాపురం మైనారిటీ యువకులు





**బనగానపల్లె, మార్చి 17,(న్యూస్9):** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో భాగంగా అంబటి జయలక్ష్మి రెడ్డి, అశ్రీత్ రెడ్డి, వెంకట రామి రెడ్డి, భూపాల్ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన మైనారిటీ యువకులు బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. హాసన్ వలి, హాజీసా, బావాజీ, హుస్సేన్ షా, హాజషా, బాబావాలి, సురేష గౌడ్, పెద్ద హాజషా, లక్ష్మన్న, బోయ సుదర్శన్, మదార్ వలి తదితర 12 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. అనంతరం బీసీ జనార్థన్ రెడ్డి పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అందరం ఈ 50 రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**: బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

**వరంగల్, 17 మార్చి 2024** ఈ నెల 18 వ తేదీ (సోమవారం) జీ.డబ్ల్యు.ఎం.సి ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్అశ్విని తానాజీ వాఖడే నేడోక ప్రక టనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలుబడిన నేపధ్యంలో అధికారులు, సిబ్బ ంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమని ంచి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీ.డబ్ల్యు.ఎం.సి కార్యాలయానికి రాకూడదని ఆమె కోరారు.

# పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప శుభవార్త



**వరంగల్, 17 మార్చి 2024**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టిఎస్ఆర్టిసి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాలు కల్పించింది కావున విద్యార్థులు వారి హాల్ టికెట్ చూపించి బస్సులో ప్రయాణం చేసి సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకొని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మీ తల్లితండ్రుల ఆశలు నెరవేర్చాలని విద్యార్థులను కోరారు

# బిఆర్ఎస్‌కు పసునూరి దయాకర్ రాజీనామా

**హైదరాబాద్,:** పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకి ఇప్పటికే కీలక నేతలు రాజీనామా చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు ఒక్కక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇదే కోవలో బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి హై కమాండ్‌కు పంపించారు. శనివారం నాడు ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరారు. పసునూరికి కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ నేత మహేష్ కుమార్ గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ... గత 23 ఏళ్ల నుంచి ఉద్యమంలో కార్యకర్తగా పని చేశానని తెలిపారు. రాను రాను ఉద్యమంలో మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తోందని.. అందుకే ఆకర్షితుడనయ్యానని చెప్పారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 30 ఏళ్ల నుంచి తనకు మిత్రుడని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని తెలిపారు. బీఆర్ఎస్‌లో 13 ఏళ్ల నుంచి ఉన్నానని చెప్పారు. కేసీఆర్ ఉద్యమంతో సంబంధం లేని కడియం శ్రీహరి కూతురుకు ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ఎంపీగా తనకు ప్రోటోకాల్ ఇవ్వలేదని అన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## :: జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

**వరంగల్, 17 మార్చి 2024** మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించు పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి నేడోక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని, జిల్లాలో 9455 మంది పరీక్షలు వ్రాస్తున్నారనీ, వారి కోసం 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి, పరీక్షల నిర్వహణలో 54 మంది చీఫ్ సూపరింటెండెంట్, 54 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మరియు ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని, విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యూయల్ డెస్క్ లను అందుబాటులో ఉంచామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవకతవకలు జరగకుండా మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు విద్యార్థులు,పరీక్ష డ్యూటీలలో పాల్గొనే సిబ్బంది మొబైల్ ఫోన్లు , ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ లను తీసుకురావడానికి నిషేధించామని, పరీక్ష కేంద్రాల్లోకి ఇతరులు రాకుండా విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఫోటో గుర్తింపు కార్డులు అందించామని , వాటిని తప్పనిసరిగా ధరించాలని అన్నారు.



విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని,ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు,సైన్స్ పరీక్ష మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు పరీక్ష ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-50 గంటల వరకు జరుగుతుందని, సైన్స్ పరీక్ష ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడుపుతున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు హాల్ టికెట్స్, పరీక్ష ప్యాడ్, పెన్, పెన్సిల్ , స్కేల్, షార్పనర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలను మాత్రమే తీసుకొని రావాలని అన్నారు. పరీక్ష రాయడానికి ముందు ఓఎంఆర్ షీట్ లోని వివరాలను, పరీక్షా రాసే విద్యార్థినీ, విద్యార్థులు ఇన్విజిలేటర్ ధృవీకరించాలని, ప్రశ్నపత్రం జారీ అయిన వెంటనే, విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్ ను జారీచేయబడిన పశ్నా పత్రముపై విధిగా వ్రాయాలని, అభ్యర్థులు తప్పనిసరిగా ఓఎంఆర్ షీట్ లో మెయిన్ అన్సర్ షీట్ సీరియల్ నెంటర్ ను సంబంధిత గడిలో విధిగా వ్రాయాలని అన్నారు. ప్రధాన జవాబు పత్రంతో అదనపు సమాధాన పత్రం / పార్ట్-బి, గ్రాఫ్, మ్యాప్లను జత చెయాలని, దారంతో గట్టిగా కట్టాలని, పరీక్ష డ్యూటీలో ఉన్న సిబ్బంది, విద్యార్థులు పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్షా కేంద్రం వదిలి వెళ్లడానికి అనుమతించబడరని, పరీక్ష సమయంలో, ఒక అభ్యర్థి కాపీయింగ్/మాస్ కాపియింగ్ చేస్తే నిబంధనల ప్రకారం ప్రకారం డిబార్ చేసి తదుపరి పరీక్షలకు అనుమతించబడరని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పదో పరీక్ష కు వేళాయే...పరుగో... పరుగు

ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు...
ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12: 30 వరకు పరీక్షలు..
వరంగల్ జిల్లా : లో 9455 మంది విద్యార్థులు.
54 పరిక్ష కేంద్రాలు ఏర్పాటు.
హన్మకొండ జిల్లా :
హన్మకొండ జిల్లాలో 12,082 మంది విద్యార్థులు.
68 పరిక్ష కేంద్రాలు.
ములుగు జిల్లా :
ములుగు జిల్లాలో పరిక్ష రాయనున్న 3088 మంది.
21 పరిక్షా సెంటర్లు.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా :
భూపాలపల్లి జిల్లాలో 3547 మంది విద్యార్థులు.
20 పరిక్షా కేంద్రాలు.
జనగామ జిల్లా :
జనగామ జిల్లాలో 6698 మంది విద్యార్థులు.



41 పరిక్షకేంద్రాలు.
మహబూబాబాద్ జిల్లా :
పదవ తరగతి పరిక్షా రాయనున్న 8191 మంది విద్యార్థులు.
49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు.
పదవ తరగతి పరిక్షా కేంద్రాల వద్ద మూడెంచల బద్రత.
పోలీస్ శాఖ తో పాటుగా రెవెన్యూ,పంచాయితీ రాజ్ శాఖ అదికారులు.
పరిక్ష సెంటర్ల పై సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించిన అధికారులు.
పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

ఆదివారం హైదరాబాద్ గాంధీ భవన్ లో నిమ్మని. శేఖర్ రావ్, ఐనవోలు మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు....ఐనవోలు మండల లోని బి ఆర్ఎస్ పార్టీకి చెందిన ఐనవోలు ఎంపిటిసి కల్పనా మధుకర్, పున్నెలు ఎంపిటిసి చాట్ల.అరుణ సదానందం,నందనం మాజీ సర్పంచ్ యకర.మంజుల యాదగిరి,చాట్ల. సూరయ్య ముదిరాజ్ సంగం అధ్యక్షులు,ఐనవోలు వార్డ్ మెంబెర్స్ చింత అశోక్, బోల్లేపల్లి.రమేష్, కటబోయిన.సమ్మయ్య,అమరావది. రాములు, సంగేమ్. శ్రీను, యాదవ సంగం. మండల అధ్యక్షులు నల్లబెట్ట. చిన్నరాజు, ఆటో యూనియన్ అధ్యక్షులు కొత్తూరు. రమేష్,నందనం మాజీ వార్డ్ మెంబెర్స్ శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల నాయకులు కందిగా.యుగేందర్,వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని. శేఖర్ రావ్ గారు, ఐనవోలు మండల అధ్యక్షులు సమ్మెట. మహేందర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మార్నెని వెంకటేశ్వర్ రావ్, మాజీ ఎంపిటిసి బోల్లేపల్లి. మధుకర్,ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగరాజు గారు కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది...ఈ కార్యక్రమం లో ఎంపిటిసి బీరం. మౌనిక దేవేందర్ రెడ్డి,ఐనవోలు మండలం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొత్తూరి.సునీల్,మండల %ంఎ% సెల్ అధ్యక్షులు యకరా.సాంబయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం.డి రహీం, జన్నపురెడ్డి.రుగ్వేద్, పల్లకొండ.రమేష్,యకర. శ్రవణ్, గడ్డం.మురళి,పల్లకొండ. కుమారస్వామి, గడ్డం.మురళి, అరవింద్,యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బొక్కల.ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు..

# వైఎస్సార్ సంకల్పాన్ని నిలబెట్టేవారే వారసులు

**వైఎస్ ఏనాడూ బిజెపికి తలవంచలేదు**
**ఎపికి నాయకులు కాదు..ప్రశ్నించేవారు కావాలి**
**షర్మిల మాత్రమే ఎపి గొంతుక కాగలదు**
**ఆమె సెఎం అయితనే ఎపికి మహర్దశ**
**రాజధాని, పోలవరం లేని ఎపిగా మార్చారు**
**మనమంతా కలసి పోరాడితే తెలుగోళ్ల జోలిక రారు**
**ఢిల్లీలో మోడీని..గల్లీలో కేడీని ఓడించి తెలంగాణలో అధికారం చేపట్టాం**
**విశాఖ సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపూరిత ప్రసంగం**

**విశాఖపట్టణం:** వైఎస్సార్ సంకల్పాన్ని నిలబెట్టేవాళ్లు ఆయనకు నిజమైన వారసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ ఆశయాలు మరిచిపోయిన వాళ్లు వారసులు కాదన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే పేరుతో వైజాగ్‌లో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ పాల్గొన్నారు. పదేళ్లు పూర్తవుతున్న ఏపీకి రాజధాని లేదని..పోలవరం పూర్తికాలేదన్నారు. ప్రశ్నించే వాడే లేదు కాబట్టే మోదీ ఏపీని పట్టించుకోలేదని ఆరోపించారు. ఏపీకి ఇప్పుడు కావాల్సింది పాలించే నాయకులు కాదని ప్రశ్నించే గొంతుకలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ ఇక్కడి నాయకులు ఏపీ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టారని ఆరోపించారు. ఢిల్లీని డిమాండ్ చేసి కావాల్సింది సాధించే నాయకత్వం ఇప్పుడు లేదన్నారు. బీజేపీ అంటేనే బాబు, జగన్, పవన్ అని విమర్శించారు. షర్మిల నాయకత్వంలో ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే న్ఆయయం జరుగుతుందని, అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ లేదన్న వారికి ప్రజలు అవకాశం ఇచ్చి, తామేంటో రుజువు చేశారని, ఇక్కడా ప్రజలు కాంగ్రెస్‌కు అండగా నలిచి ఎపిని కాపాడుకోవాలన్నారు. జగన్, బాబు ఎవరూ గెలిచినా మోదీకి బానిసలేనన్నారు. మోదీని ఎదిరించి శక్తి వీరికి లేదన్నారు. ఏనాడూ వైఎస్సార్ బీజేపీ అంటకాగలేదన్నారు. వైఎస్సార్ నిజమైన వారసురాలు షర్మిల అని చెప్పుకోచ్చారు. వైఎస్ షర్మిలకు పక్క రాష్ట్రం సీఎంగా తాను అండగా ఉంటానన్నారు. వైఎస్సార్ ఆశయాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు ఆయన వారసులు ఎలా అవుతారని రేవంత్ రెడ్డి అన్నారు. విశాఖ గడ్డపై అదిరిపోయే స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. జగన్ పేరెత్తకుండానే ఆయనపై విమర్శల వర్షం కురిపించారు. విశాఖలో ఈ సభను చూస్తుంటే హైదరాబాద్‌లో సభ జరుగుతున్నట్టు ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఏపీలో ప్రశ్నించే గొంతుకలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ హయాంలో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన చెప్పారు. ఆరోగ్య శ్రీ తీసుకువచ్చి చాలా మంది పేదల ప్రాణాలు కాపాడరని పేర్కొన్నారు. పేద పిల్లల చదువు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అలాగే అన్ని ఆలోచించే షర్మిల ఏపీకి వచ్చారని చెప్పారు. వైఎస్సార్ చివరి కోరిక రాహుల్ గాంధీ ప్రధాని కావడం. విశాఖ ఉక్కును ఒక్క ఇంచు కూడా కదిలించలేరు. తెలుగు రాష్ట్రాల ఆస్తులను కొల్లగొట్టాలని చూస్తే అన్నదమ్ముళ్లలాగా కలిసి పోరాడుతాం. మనమంతా తెలుగు వాళ్లం.. మనమంతా అన్నదమ్ముళ్లం. పదేళ్లు గడుస్తున్నా పోలవరం పూర్తి కాలేదు. వైఎస్సార్ ఆశయాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు ఆయన వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఏపీ బాగుపడాలంటే ప్రశ్నించే గొంతు కావాలి.

మిగతా పార్టీల నాయకులు ఎవరు ప్రశ్నించలేరు. షర్మిలకు ఆ సత్తా ఉంది. ప్రశ్నించి మీ సమస్యలు తీరుస్తుంది. షర్మిలమ్మను నమ్మి చట్ట సభల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి. విశాఖ స్టీల్ ప్లాంటును షర్మిలమ్మ ఇంచు కూడా కదలనివ్వదు. మీరు కాంగ్రెస్ నాయకత్వాన్ని గెలిపించండి. షర్మిలమ్మ ముఖ్యమంత్రి అయ్యాక మీ సమస్యలన్నీ తీరుస్తుంది. తెలంగాణ ఉప ఎన్నికల్లో మా పార్టీకి 3,200 ఓట్లు మాత్రమే వచ్చినప్పుడు కాంగ్రెస్ పని అయిపోయిందన్నారు. కానీ ఆ తర్వాత ఢిల్లోనీ మోదీని, తెలంగాణలోని కేడీని ఓడించి అధికారంలోకి వచ్చాం. 5 ఎమ్మెల్యే సీట్ల నుంచి 65 సీట్లు గెలిచాం. ఇప్పుడు ఏపీలో కూడా కాంగ్రెస్ ఎక్కడ ఉంది అని అంటున్నారు. కానీ ఇక్కడికి వచ్చిన మిమ్మల్ని చూస్తుంటే ఏపీలోనూ కాంగ్రెస్ గెలిచి, షర్మిలమ్మ ముఖ్యమంత్రి కావడం ఖాయం అనిపిస్తుంది' అని అన్నారు. ఈ సభలో కెవిపి రామచంద్రరావు, పళ్లంరాజు, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్టేడియంలో 'బాబర్.. బాబర్' అంటూ అభిమానుల అరుపులు..

## అలా అరిచి అవమానించద్దన్న పాక్ స్పిన్నర్

పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) లో పెషావర్ జల్మీ తరపున ఆడుతున్న ఆ దేశ జాతీయ జట్టు మాజీ సారథి బాబర్ ఆజమ్‌కు అక్కడ ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. అయితే అతడిమీద అభిమానం ఇతరుల మీద దురభిమానానికి దారితీస్తోంది. తాజాగా ఇటువంటి ఘటనే ఒకటి జరిగింది. పీఎస్ఎల్ 2024లో భాగంగా పెషావర్ జల్మీ ఇస్లామాబాద్ యునైటెడ్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో బాబర్ అభిమానులు కొందరు.. ఇస్లామాబాద్ ప్లేయర్ ఇమాద్ వసీంను లక్ష్యంగా చేసుకుని 'బాబర్.. బాబర్' అని అరిచారు. ఇలా అరవడం తప్పని, ఆటగాళ్లు ఒక్కోసారి వీటికి చాలా బాధపడుతారని ఇస్లామాబాద్ సారథి షాదాబ్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శనివారం (మార్చి 16) పెషావర్ ఇస్లామాబాద్ మ్యాచ్ సందర్భంగా బౌండరీ లైన్ వద్ద ఉన్న ఇమాద్ వసీంను చూసిన బాబర్ ఫ్యాన్స్.. అతడిని చూస్తూ 'బాబర్.. బాబర్' అని బిగ్గరగా అరిచారు. అప్పుడు ఇమాద్ వారిని వారించకుండా ఇంకా అరవండని ఎంకరేజ్ చేశాడు. ఈ వివాదంపై మ్యాచ్ ముగిశాక నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో షాదాబ్ ఖాన్ స్పందించాడు. 'కచ్చితంగా ఇలాంటివి జరిగినప్పుడు చాలా బాధగా ఉంటుంది. పాకిస్తాన్ తరఫున చాలాకాలంగా ఆడుతూ మ్యాచ్ విజయాలలో భాగస్వామిగా ఉన్న ఓ క్రికెటర్‌పై ఇలా ప్రవర్తించకూడదు. అప్పుడు ఆ క్రికెటర్లు కూడా ఇన్నాళ్లుగా నా దేశం కోసం క్రికెట్ ఆడుతున్నా నన్ను వీళ్లంతా ఇలా ట్రీట్ చేస్తున్నారు అని అనుకుంటాడు. ఇది కరెక్ట్ కాదు..' అని వ్యాఖ్యానించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. పెషావర్ జెల్మీ నిర్దేశించిన 186 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలోనే ఛేదించిన ఇస్లామాబాద్.. ఫైనల్‌లో ఈ నెల 18న ముల్తాన్ సుల్తాన్స్‌తో ఆడనుంది. కాగా బాబర్ ఇమాద్‌ల మధ్య విభేదాలు ఇప్పటివి కావు.

ఈ ఇద్దరూ కలిసి కరాచీ కింగ్స్‌కు ఆడారు. 2023లో బాబర్.. కరాచీని వీడినప్పుడు ఇమాద్ బాబర్‌ను ఉద్దేశించి అసలు అతడు తన సొంత రికార్డుల కోసం టీమ్ కోసం ఏమీ చేయలేదంటూ



వ్యాఖ్యానించాడు. అంతేగాక గతేడాది వన్డే వరల్డ్ కప్ ముగిసిన తర్వాత కూడా పాక్ ఓటములకు పరోక్షంగా బాబర్‌ను కారణంగా చూపాడు. దీంతో అప్పట్నుంచి ఈ ఇద్దరి మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా ఉన్నాయని పాక్ క్రికెట్‌లో జోరుగా చర్చ సాగుతోంది. తాజా ఘటన దానికి కొనసాగింపు అని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# దిగ్గజాల వల్ల కానిది మంధానకు సాధ్యమయ్యేనా..?

# ఆర్సీబీకి ట్రోఫీ అందేనా..?

రాహుల్ ద్రావిడ్, అనిల్ కుంబ్లే, డానియల్ వెటోరీ, ఏబీ డివిలియర్స్, విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్.. ఆధునిక క్రికెట్‌లో వీళ్లందరూ దిగ్గజ క్రికెటర్లే. ఈ అందరికీ సారూప్యత కూడా ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో వీళ్లంతా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)కి ప్రాతినిథ్యం వహించడంతో పాటు సారథిగా కూడా చేసినవాళ్లే. ఐపీఎల్ ప్రారంభమైనప్పటినుంచీ ఈ లీగ్‌లో ఉన్న ఆర్సీబీ.. పదహారేండ్లుగా ట్రోఫీ కోసం పడరాని పాట్లు పడుతోంది. పలుమార్లు ఫైనల్ చేరినా ఆ జట్టు మాత్రం ఇంతవరకూ కప్పును ముద్దాడలేదు. మరి పురుషుల వల్ల కానిది మహిళల టీమ్ వల్ల అవుతుందా..? స్మృతి మంధాన సారథ్యంలోని ఆర్సీబీ.. ఆ జట్టు తలరాతను మారుస్తుందా..?ఆ ముగ్గురూ ఫెయిల్..ఐపీఎల్‌లో అత్యంత జనాధరణ కలిగిన జట్టుగా ఉన్న ఆర్సీబీ ఇప్పటివరకు మూడుసార్లు ఫైనల్ చేరింది. గతంలో అనిల్ కుంబ్లే (2009లో), డానియల్ వెటోరీ (2011లో), విరాట్ కోహ్లీ (2016లో)లు ఫైనల్‌కు చేర్చారు. కానీ తుది మెట్టుపై ఆర్సీబీ తడబడింది. 2009లో నాటి డెక్కన్ ఛార్జర్స్.. హైదరాబాద్‌పై ఆరుపరుగుల తేడాతోనే ఓడిపోయింది. 2011లో చెన్నై చేతిలో 58 పరుగుల తేడాతో ట్రోఫీని కోల్పోవాల్సి వచ్చింది. 2016లో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉండగా.. డేవిడ్ వార్నర్ సారథ్యంలోని సన్ రైజర్స్ హైదరాబాద్.. 8 పరుగుల తేడాతో ట్రోఫీని ఎగురేసుకుపోవడంతో ఆ జట్టుకు మరోసారి నిరాశతప్పలేదు. ఆ తర్వాత ఆర్సీబీ.. మరోసారి ఫైనల్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఆర్సీబీ ఫైనల్‌కు చేరడం ఇదే ప్రథమం.

మళ్లీ 'డీసీ'నే..ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ ఫైనల్ (2009)లో ఓడినప్పుడు అప్పుడు ఓడించిన జట్టు డీసీ (డెక్కన్ ఛార్జర్స్). ఇప్పుడు ఆ జట్టు మళ్లీ డీసీతోనే పోరాడాల్సి ఉంది. కానీ ఇప్పుడు డీసీ అంటే ఢిల్లీ క్యాపిటల్స్. ఈ సెంటిమెంట్ వర్కవుట్ అయితే ఆర్సీబీకి కప్పు గోవిందా.. అని బెంగళూరు అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మంధాన అండ్ కో. ఏం చేసేనో..?డబ్ల్యూపీఎల్ రెండో సీజన్‌లో ఆర్సీబీ.. పడుతూ లేస్తూ ఫైనల్‌కు చేరింది. లీగ్ దశలో




8 మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టు.. నాలుగింట్లో గెలిచి నాలుగు ఓడింది. కీలకమైన ఎలిమినేటర్ పోరులో బ్యాటింగ్‌లో తక్కువ స్కోరే చేసినా బౌలింగ్‌లో మాత్రం అద్భుతంగా రాణించి ఫైనల్‌కు అడుగుపెట్టింది. ఆ జట్టు ఆల్‌రౌండర్ ఎల్లీస్ పెర్రీపై అతిగా ఆశపడుతోంది. బ్యాటింగ్‌లో మంధాన, డెవిన్, పెర్రీ, రిచా ఘోష్, జార్జియా వర్హెమ్‌లు ఆ జట్టుకు కీలకం. బౌలింగ్‌లో రేణుకా ఠాకూర్, శ్రేయాంక పాటిల్, సోఫీ మొలినెక్స్ తో పాటు ఆశా శోభనలు ఢిల్లీని కట్టడిచేయగలిగితే ఆ జట్టు తొలి ట్రోఫీని ముద్దాడటం పెద్ద కష్టమేమీ కాదు. మరి బెంగళూరు బాబులు సాధించలేని ట్రోఫీని భామలు దక్కించుకుంటారో లేదో చూడాలంటే మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే..!

# వరల్డ్ కప్ ఫైనల్లో అందుకే ఓడాం..

## 'స్లో పిచ్' ఆలోచన వాళ్లదే..!

సొంతగడ్డపై వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టు ఆఖరి మెట్టుపై తడబడింది. 12 ఏండ్ల తర్వాత స్వదేశంలో కప్ కొడుతుందనుకుంటే రోహిత్ సేన అనూహ్యంగా చతికిలపడింది. వాంఖడేలో జరిగిన ఫైనల్లో భారత జట్టు ఓటమిని ఇప్పటికీ ఫ్యాన్స్ మర్చిపోలేకపోతున్నారు. 'స్లో పిచ్‌ను తయారుచేసి కప్పు పోగొట్టారు?' అని క్యూరేటర్‌పై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా టైటిల్ పోరులో రోహిత్ సేన ఓటమిపై మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ సంచలన కామెంట్స్ చేశాడు.

టీమిండియా ఓటమికి కెప్టెన్ రోహిత్, కోచ్ రాహుల్ ద్రవిడ్‌లే కారణమని కైఫ్ కుండబద్ధలు కొట్టాడు. 'ఫైనల్‌కు ప్రతి మూడు రోజుల ముందు రోహిత్, ద్రవిడ్‌లు పిచ్‌ను పరిశీలించారు. గంటకు పైగా పిచ్‌ను చూస్తుండిపోయారు. అయితే.. పిచ్ రంగు మారడం నేను గమనించాను. పిచ్‌పై అసలు నీళ్లు పోయలేదు. దాంతో, గడ్డి కొంచెం కూడా కనిపించలేదు. ఆస్ట్రేలియా స్లో ట్రాక్ ఇద్దామని వాళ్లిద్దరూ భావించారు. అదే నిజం.

వాంఖడే పిచ్ అలా ఉండడాన్ని అభి మానులు నమ్మలేకపోయారు. కమిన్స్, స్టార్క్‌లను దృష్టిలో పెట్టుకొని స్లో పిచ్ రూపొందించారు. అసలు.. రోహిత్, ద్రవిడ్‌లు పిచ్‌ను సరిగ్గా అంచనా వేయలేకపోయారు. టీమిండియా కప్ గెలవకపోవడానికి కారణం వాళ్లే' అని కైఫ్ వెల్లడించాడు. ధోనీ సారథ్యంలో..నిరుడు జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియా 10 విజయాలతో ప్రత్యర్థులను భయపెట్టింది. కానీ, ఫైనల్లో మాత్రం సాధారణ జట్టులా ఆస్ట్రేలియాకు తలవంచింది. భారత టాపార్డర్ విఫలమైన చోట ట్రావిస్ హెడ్ సూపర్ సెంచరీతో చెలరేగి



ఆసీస్‌కు ఆరో ట్రోఫీ అందించాడు. టీమిండియా 11 ఏండ్లుగా ఐసీసీ ట్రోఫీ కోసం నిరీక్షిస్తోంది. ధోనీ సారథ్యంలో చాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన టీమిండియా ఆ తర్వాత ఒక్క ట్రోఫీ గెలవలేదు.

# ముంబైకి భారీ షాక్.. ఐపీఎల్‌కు స్టార్ పేసర్ దూరమయ్యేనా..?

ఐపీఎల్ 17వ సీజన్‌కు ముందే పలు ఫ్రాంచైజీలకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ పేసర్లు లుంగీ ఎంగ్డి, బ్యాటర్ హ్యారీ బ్రూక్‌లు టోర్నీకీ దూరమయ్యారు. తాజాగా ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ దిల్షాన్ మధుశనక గాయపడ్డాడు. శ్రీలంక ప్రధాన పేసర్ అయిన మధుశనక ఎడమ కాలి కండరాల నొప్పి కారణంగా బంగ్లాదేశ్‌తో మూడో వన్డేకు స్పీడ్‌స్టర్ కోలుకునేందుకు రెండు వారాలపైనే పట్టనుంది. దాంతో మధుషనక ఐపీఎల్ తొలి విడతలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చు. మధుషనక గాయంపై లంక బోర్డు శనివారం ప్రకటన విడుదల చేసింది. 'బంగ్లాదేశ్‌తో రెండో వన్డేలో మధుషనక తొడకండరాల గాయంతో మైదానం వీడాడు. అతడు సిరీస్‌లో ఇకపై ఆడడు. అతడు కొన్ని రోజులు రిహాబిలిటేషన్ సెంటర్‌లో గడపనున్నాడు' అని తెలిపింది. ఇక వాళ్లపైనే భారంభారత గడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో మధుషనక అద్భుతంగా రాణించాడు. 8 మ్యాచుల్లోనే ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ 21 వికెట్లతో సత్తా చాటాడు. అందులో ఒక ఐదు వికెట్ల ప్రదర్శన కూడా ఉంది. దాంతో, ఐపీఎల్ 17వ సీజన్ మినీ వేలంలో మధుషనక కోసం పలు ఫ్రాంఛైజీలు పోటీపడ్డాయి. రూ.50 లక్షల కనీస ధర ఉన్న అతడిని చివరకు ముంబై రూ.4.60 కోట్లకు కొన్నది. ఇప్పుడు మధుశనక గాయపడడంతో ముంబై ఓవర్సీస్ బౌలర్లు జేసన్ బెహ్రెన్‌డార్ఫ్, నువాన్ వినియోగించుకోనుంది.



# ఇమాద్ వసీం ఊచకోత..

# పీఎస్ఎల్ ఫైనల్లో ఇస్లామాబాద్



పాకిస్థాన్ సూపర్ లీగ్ 9వ సీజన్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఉత్కంఠ రేపిన ఎలిమినేటర్ 2లో పెషావర్ జల్మీఇస్లామాబాద్ జట్టు అద్భుత విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఇమాద్ వసీం(59 నాటౌట్: 40 బంతుల్లో 9 ఫోర్లు) అజేయ హాఫ్ సెంచరీతో ఇస్లామాబాద్‌ను గెలిపించాడు. భారీ ఛేదనలో ఒకదశలో ఓటమి అంచున నిలిచిన ఇస్లామాబాద్‌ను హైదర్ అలీ(52 నాటౌట్)తో కలిసి విజయ తీరాలకు చేర్చాడు. పెషావర్ బౌలర్లను ఉతికారేసిన ఇమద్, అలీలు జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లారు. ముల్తాన్ సుల్తాన్స్‌తో మార్చి 18 సోమవారం జరిగే టైటిల్ పోరులో ఇస్లామాబాద్ తలపడనుంది. కరాచీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బాబర్ సేన భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ సయీం ఆయూబ్(78), మహ్మద్ హ్యారిస్(40)లు చెలరేగడంతో నిర్ణీత ఓవర్లలో 185 రన్స్ కొట్టింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన షాదాబ్ ఖాన్ బృందం ఆదిలోనే పీకల్లోతు కష్టాల్లో పడింది. పెషావర్ బౌలర్ల ధాటికి 91 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. దాంతో, ఆ జట్టు ఓటమి ఖాయమనుకున్నారంతా. కానీ, ఇమాద్ పట్టువదలని యోధుడిలా పోరాడాడు. ఆజం ఖాన్(22) ఔటైనా హైదర్ అలీ(52 నాటౌట్)తో కలిసి చివరి దాకా నిలబడ్డాడు. 18 ఓవర్‌లో ఆఖరి బంతికి బౌండరీతో ఇస్లామాబాద్‌ను గెలిపించాడు.

# హైదరాబాద్‌లో వరల్డ్ కప్ హీరో..

## ఆరెంజ్ ఆర్మీ స్టార్ల ఎంట్రీ అదిరిందిపో



ప్రపంచ క్రికెట్‌లో ఎంతో పాపులర్ అయిన ఐపీఎల్ కొత్త సీజన్ కోసం స్టార్ క్రికెటర్లు భారత్‌కు విచ్చేస్తున్నారు. విదేశీ ఆటగాళ్లంతా ఒక్కరొక్కరుగా తమ ఫ్రాంచైజీ హోటల్‌లో అడుగుపెడుతున్నారు. ఆదివారం ఉదయం సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ట్రావిస్ హెడ్‌కూడా హైదరాబాద్ చేరుకున్నాడు. వరల్డ్ కప్ హీరోకు హోటల్‌లో ఘన స్వాగతం లభించింది. మాజీ కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్, హెడ్‌కోచ్ డానియల్ వెటోరీ, హెన్రిచ్ క్లాసెన్‌లు సైతం ఆరెంజ్ ఆర్మీ క్యాంప్‌లో చేరారు. దాంతో, హైదరాబాద్ జట్టు ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉంది. సూపర్ సెంచరీతో..భారత్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్ కప్‌లో హెడ్ దంచికొట్టాడు. వాంఖడేలో టీమిండియాతో జరిగిన ఫైనల్లో సూపర్ సెంచరీతో ఆస్ట్రేలియాను గెలిపించాడు. అంతకుముందు డబ్ల్యూటీసీ ఫైనల్లోనూ హెడ్ రోహిత్ సేనపై శతకంతో కదం తొక్కాడు. విధ్వంసక ఇన్నింగ్స్‌లతో శుభారంభాలు ఇచ్చే ఈ స్టార్ ఓపెనర్‌ను హైదరాబాద్ కొనేసింది. నిరుడు దుబాయ్‌లో జరిగిన వేలంలో రూ.6.8 కోట్లకు సొంతం చేసుకుంది. అతడితో పాటు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా భారీ ధరతో ఆరెంజ్ ఆర్మీ దక్కించుకుంది. ఈ ఇద్దరూ హైదరాబాద్ రాత మారుస్తారని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం భావిస్తోంది. 2016లో చాంపియన్‌గా నిలిచిన హైదరాబాద్ ఆ తర్వాత నిరాశపరిచింది. 16వ సీజన్‌లో అయితే.. మరీ దారుణమైన ఆటతో అట్టడుగును నిలిచింది. దాంతో, బ్రియాన్ లారాపై వేటు వేసి కోచ్‌గా సక్సెస్ అయిన వెటోరీకి హెడ్‌కోచ్ బాధ్యతలు అప్పగించించి. కొత్త కోచ్, కొత్త కెప్టెన్ ఆధ్వర్యంలో కప్పు కొట్టాలని హైదరాబాద్ జట్టు పట్టుదలతో ఉంది. 17వ సీజన్ తొలి మ్యాచ్‌లో కమిన్స్ సేన మార్చి 23న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది.

# వాకింగ్‌లో అత్యుత్తమ టైమింగ్.. భారత అథ్లెట్‌కు ఒలింపిక్స్ బెర్త్



అథ్లెటిక్స్‌లో భారత్ ఖాతాలో మరో ఒలింపిక్స్ బెర్తు చేరింది. యువ వాకర్ రామ్ బబూ ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు దక్కించుకున్నాడు. స్లోవేకియాలో జరిగిన 20 కిలోమీటర్ల రేసు క్వాలిఫికేషన్‌లో రామ్ అత్యుతమ టైమింగ్ నమోదు చేశాడు. అతడు 1:20:00 సమయంలో ఫినిషింగ్ లైన్ చేరుకొని విశ్వ క్రీడలకు అర్హత సాధించాడు. ఈ పోటీలో పెరూకు చెందిన సీజర్ రోడ్రిగ్స్, ఈక్వెడార్ అథ్లెట్ బ్రియాన్ పింటాడోలు తొలి రెండు స్థానాల్లో నిలిచారు. ఇక మహిళల విభాగంలో ప్రియాంక గోస్వామి.. ఒక్కరే క్వాడ్రెన్నియల్ ఎక్స్‌ట్రావగంజాలో క్వాలిఫై అయింది. అయితే.. వ్యక్తిగత ట్రాక్ పోటీలకు ముగ్గురిని మాత్రమే ఒలింపిక్స్‌కు పంపాల్సి ఉంటుంది. దాంతో, ఎవరిని ఎంపిక చేయాలనేది భారత అథ్లెటిక్ సమాఖ్య నిర్ణయించనుంది.

ప్యారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లే అథ్లెట్ల తుది జాబితాను జూన్‌లో ప్రకటిస్తామని చీఫ్ అథ్లెటిక్స్ కోచ్ రాధాకృష్ణన్ నాయర్ వెల్లడించాడు. పేద కుటుంబానికి చెందిన రామ్ చైనాలో నిరుడు జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకంతో మెరిశాడు. 35 కిలోమీటర్ల నడకలో 1:20:10 టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కంచు మోత మోగించాడు. ఈ పోటీల్లో పతకం గెలిచిన మొదటి ఒక భారత అథ్లెట్‌గా రామ్ చరిత్ర సృష్టించాడు. మొదట్లో మారథాన్ రన్నర్ అయిన రామ్ 10 వేల, 5వేల పరుగుల పాల్గొన్నాడు. అయితే.. కాళ్ల నొప్పుల కారణంగా స్థానిక కోచ్ ప్రమోద్ యాదవ్ సలహాతో వాకర్‌గా మారాడు.

# కింగ్ కోహ్లీ ఆగయా..

# సంబురాల్లో ఆర్సీబీ అభిమానులు



భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ 17వ సీజన్ కోసం స్వదేశం వచ్చేశాడు. పితృత్వ సెలవుల కారణంగా ఇన్నిరోజులు లండన్‌లోనే ఉండిపోయిన విరాట్ భారత గడ్డపై అడుగుపెట్టాడు. కింగ్ కోహ్లీ ఆదివారం ముంబై ఎయిర్‌పోర్టులో కెమెరా కంట పడ్డాడు. ఈ స్టార్ ఆటగాడు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 'అన్‌బాక్స్'ఈవెంట్‌తో ఫ్యాన్స్ ముందుకు రానున్నాడు. ఈసారి మార్చి 19వ తేదీన ఈ కార్యక్రమం జరుగనుంది. దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టిన కోహ్లీ స్వదేశంలో జరిగిన ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి భార్య అనుష్క శర్మ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో లండన్‌లోనే ఉన్నాడు. విరుష్క జంట తమకు పుట్టిన మగబిడ్డకు 'అకాయ్' అని పేరు పెట్టింది. పితృత్వ సెలవుల అనంతరం విరాట్ మళ్లీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. తొలి పోరు చెపాక్‌లోఐపీఎల్ ఫేవరెట్ జట్లలో ఒకటైన ఆర్సీబీ ఇప్పటివరకూ ఒక్కసారి విజేతగా నిలవలేదు. మూడుసార్లు ఫైనల్ చేరినా ఆఖరి మెట్టుపై బోల్తా పడింది. నిరుడు కోహ్లీ, డూప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌లు చెలరేగినా ఆర్సీబీ ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది. దాంతో, ఈసారి ఎలాగైనా కప్పు కలను నిజం చేసుకోవాలని బెంగళూరు పట్టుదలతో ఉంది. మార్చి 22న ఐపీఎల్ 17వ సీజన్ షురూ కానుంది. ఆరంభ పోరులో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌ను ఆర్సీబీ ఢీకొననుంది. చెపాక్ స్టేడియంలో మెరుగైన రికార్డు లేని బెంగళూరు సీజన్‌లో బోణీ కొడుతుందా? లేదా? చూడాలి.

